E KABURU - Digital News Paper
E-PAPER
ఈ-కబురు
@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
హైదరాబాద్ (తేదీ) 05-01-2026 (వారం) సోమవారం సంపుటి: 02 || సంచిక: 05|| పేజీలు–6
www.ekaburu.com

ఐటీ, మెట్రోల నుంచి..
చిన్న నగరాలకు
» 4లో

2036 ఒలింపిక్స్ నిర్వహణే లక్ష్యంగా..

2036 ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించేందుకు భారత్ పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల ప్రారంభోత్సవంలో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. '

తరువాయి 2లో

సర్వభ్రష్ట ప్రభుత్వానికి రేవంత్ నాయకుడు

» సర్వభ్రష్ట ప్రభుత్వానికి రేవంత్ నాయకుడు

» కాంగ్రెస్ నేతలపై నాటి ఎన్‌టీఆర్ వ్యాఖ్యలు నిజం: కేటీఆర్

» 2 లో

డెడ్‌లైన్ తర్వాత ఒక్క దళమైనా మిగలాలి!

» మావోయిస్టుల కొత్త వ్యూహం

» తమను నిర్మూలించలేరని మార్చి 31 తర్వాత సవాల్ విసిరే ఎత్తుగడ

» తిప్పిరి తిరుపతి నేతృత్వంలో దళాలు కదులుతున్నట్లు గుర్తింపు

» కేంద్ర కమిటీలోని తెలంగాణవారు నలుగురు లొంగుబాటుకు నో

» డెడ్‌లైన్ ముగిసేవరకు ప్రాణాలు కాపాడుకోవడంపైనే దృష్టి

తరువాయి 2లో

నల్లమల సాగర్ లింక్‌ను ఆపాల్సిందే

» సుప్రీంకోర్టులో సమర్థ వాదనలు వినిపించండి.. న్యాయ నిపుణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన

హైదరాబాద్, (ఈకబురు,): గోదావరి నీటి వాటాలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గోదావరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరంనల్లమల సాగర్ ప్రాజెక్టు విస్తరణ పనులను అడ్డుకునేందుకు న్యాయపోరాటాన్ని ఉధృతం చేసింది. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం ముంబైలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరపున గట్టిగా వాదనలు వినిపించాలని, ఏపీ సర్కారు నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న పనులను కోర్టుకు వివరించాలని న్యాయ నిపుణులకు సీఎం సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు కూడా అవసరమైన అన్ని సాంకేతిక ఆధారాలతో సిద్ధంగా ఉండాలన్నారు. కాగా, పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమల సాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ చేపడుతున్న అనుమతుల్లేని విస్తరణ పనులను తక్షణమే నిలిపివేయాలని రిట్ పిటిషన్‌లో ప్రభుత్వం కోరింది. మొదట ఆమోదించిన డిజైన్ మేరకు మాత్రమే పోలవరం పనులు ఉండాలని, స్వరూపాన్ని మార్చి విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది

తరువాయి 2లో



రూపాయి.. ఈ ఏడాది ఎందాకా?
» 4లో

ఎలిగెంట్ లుక్‌లో టాలీవుడ్ హీరోయిన్..
» 5లో

చరిత్ర సృష్టించిన రుతురాజ్
» 4లో

కనీ వినీ ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహణ

» 3లో

అసెంబ్లీ సాక్షిగా రేవంత్ అబద్ధాలు

» కేసీఆర్ వల్లే నష్టమంటూ తప్పుడు మాటలు

» బాబుకు చెప్తే రాయలసీమ ఆపారని అబద్ధాలు

» సీఎంకు కాళేశ్వరంపై కక్ష.. పాలమూరుపై పగ

» 28 డీపీఆర్‌లు పంపాం.. 7 అనుమతులు తెచ్చాం

» కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క డీపీఆర్‌నూ పంపలేదు

» రంగారెడ్డి ఇన్‌టేక్‌ను జూరాల నుంచి మార్చాం

» నన్ను అరెస్టు చేస్తారో, హత్య చేయిస్తారో!

» అయినా కాంగ్రెస్ అన్యాయాన్ని ఎండగడతాం

» కేసీఆర్ ఆధ్వర్యంలో మరో జలపోరాటం: హరీశ్

తరువాయి 2లో

హైదరాబాద్, (ఈకబురు,): నదీ జలాల్లో తెలంగాణ వాటాకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పారని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ వల్లే నష్టం జరిగిందంటూ తప్పుడు మాటలు మాట్లాడారని, సభలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరించారని మండిపడ్డారు. ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను తానే ఆపించానని రేవంత్ చెబుతున్నారని, చంద్రబాబుపై ఒత్తిడి తెస్తే..

బీఆర్ఎస్‌లో తోకే కుక్కను ఊపుతోంది!

అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయం హరీశ్‌దా?, బీఆర్ఎస్‌దా?

బయట సభలు పెడితే ఎవరు నమ్ముతారు?: కవిత

3లో »

సూర్యాపేట,ఈ-కబురు,: సాధారణంగా కుక్క తన తోకను ఊపుతుందని.. కానీ బీఆర్ఎస్‌లో తోకనే కుక్కను ఊపే పరిస్థితి వచ్చిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సభ్యులు హరీశ్‌ను తిడితే..

నేడు అసెంబ్లీలో హిల్ట్‌పై చర్చ

హైదరాబాద్ పారిశ్రామిక భూముల బదలాయింపు (హిల్ట్) విధానంపై సోమవారం శాసనసభలో కీలక చర్చ జరగనుంది. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, భూవినియోగ విధానాలపై ప్రభావం చూపుతున్న హిల్ట్ విధానంలో ...

హైదరాబాద్, (ఈకబురు,): హైదరాబాద్ పారిశ్రామిక భూముల బదలాయింపు (హిల్ట్) విధానంపై సోమవారం శాసనసభలో కీలక చర్చ జరగనుంది. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, భూవినియోగ విధానాలపై ప్రభావం చూపుతున్న హిల్ట్ విధానంలో ప్రతిపాదిత సవరణలు చర్చలో ప్రధాన అంశంగా ఉండనున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక పార్కుల్లోని భూముల వినియోగం, కన్వర్షన్ ఫీజు, కంపెనీల సమస్యలపై ఇటీవల పారిశ్రామికవేత్తలు సందేహాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. హిల్ట్ పాలసీపై ప్రభుత్వం జీవో నెం 27ను గత ఏడాది నవంబరు 22న విడుదల చేయగా.. 45 రోజులు కావస్తున్నా భూ వినియోగ మార్పు కోసం దరఖాస్తులే

తరువాయి 3లో

వెనిజులా అమెరికా చర్యతో ప్రపంచానికి పెను ముప్పు!

» 3లో

డెడ్‌లైన్ తర్వాత ఒక్క దళమైనా మిగలాలి!

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్,ఈకబురు : దేశంలో నక్సలైట్లను అంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న గడువు అయిన మార్చి 31వ తేదీ తర్వాత కూడా మనుగడ సాగించి, తమను నిర్మూలించటం సాధ్యం కాదని పాలకులకు సవాల్ విసరాలని మావోయిస్టులు భావిస్తున్నట్లు తెలిసింది. అందుకోసం పార్టీ అగ్రనేతలు కొత్త వ్యూహాలు సిద్ధం చేసినట్లు ఇటీవల లొంగిపోయిన కొందరు కీలక నేతల ద్వారా పోలీసులు తెలుసుకున్నట్లు సమాచారం. పార్టీని నడిపిస్తున్న అగ్రనాయకత్వం దళాలను కాపాడుకోవడానికి కొత్త ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిసింది. పోలీసులు ఊహించని ప్రదేశాలకు వెళ్లి తలదాచుకోవాలని దళాలకు పార్టీ సూచించినట్లు సమాచారం. మార్చి 31లోపు ఆపరేషన్ కగార్‌ను పూర్తిచేసేందుకు భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో కొందరైనా మైదాన ప్రాంతాలకు చేరి, నమ్మకస్తుల సహకారంతో ప్రాణాలు కాపాడుకుని డెడ్‌లైన్ దాటిన తర్వాత బయటకు వచ్చి, మావోయిస్టు పార్టీని నిర్మూలించడం ప్రభుత్వ తరం కాదని సవాల్ విసరాలని ఆ పార్టీ అగ్రనాయకత్వం వ్యూహం పన్నిందని నిఘావర్గాలకు సమాచారం అందింది. కాగా, తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్‌రాష్ట్రాల్లో కొద్దిగా మిగిలిన మావోయిస్టులు సురక్షిత ప్రాంతాలను గుర్తించే పనిలో ఉన్నట్లు తెలిసింది. మావోయిస్టు పార్టీలో తెలంగాణలో మిగిలిన 17 మందిలో 8 మంది కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కొత్త సారథిగా ప్రచారమవుతున్న తిప్పిరి తిరుపతితో పాటు బడే చొక్కారావు, ముప్పిడి సాంబయ్య, లోకేటి చందర్‌రావుల ఆధ్వర్యంలో దళాలు కదులుతున్నట్లు నిఘా వర్గా లు అనుమానిస్తున్నాయి. కేంద్ర కమిటీలోని మిగిలిన నలుగురు తెలంగాణ వాసులు లొంగుబాటుకు సిద్ధంగా లేరన్న సమాచారం పోలీసులకు అందినట్లు తెలుస్తోంది. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినటంతో కొద్దిమందితోనే పార్టీ ముఖ్యులు కదులుతున్నారని, తిప్పిరి తిరుపతివద్ద సైతం 20 మందికి మించి దళ సభ్యులు లేరని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. రాయ్‌పూర్‌లో గత నెలలో జరిగిన డీజీపీల సమావేశంలో మావోయిస్టు పార్టీపై చర్చ జరిగినట్లు సమాచారం. ఏ రాష్ట్రం వారు వచ్చినా ఆహ్వానిస్తామని తెలంగాణ పోలీసులు ప్రకటించటంతో లొంగుబాటుకు సిద్ధంగా ఉన్నవారు ఇటువైపు అడుగులు వేస్తున్నారు.

సర్వభ్రష్ట ప్రభుత్వానికి రేవంత్ నాయకుడు

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్,ఈకబురు :: సర్వభ్రష్టకాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్‌రెడ్డి నాయకుడని, ఆయన తన అజ్ఞానాన్ని కప్పి పుచ్చుకునేందుకే బీఆర్ఎస్ నేతలను తిడుతున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన నదీజలాలు కాంగ్రె స్ ద్రోహాలు అనే అంశంపై చేపట్టిన పీపీటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పదే పదే కేసీఆర్ చావును కోరుకునే రాబందు రేవంత్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికృతమైన చేష్టలతో కేసీఆర్ స్థాయిని తగ్గించలేరన్నారు. సీఎంకు సాగునీటి పారుదల రంగంపై కనీస అవగాహన లేదని, దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఆయనకు ఏమీ తెలియదని విమర్శించారు. కాంగ్రెస్ నేతలందరూ కుక్కమూతి పిందెలని... నాడు ఎన్‌టీఆర్ చెప్పిన మాట నూరుశాతం నిజమని ప్రస్తుత ప్రభుత్వ చర్యలు రుజువు చేస్తున్నాయన్నారు. అసెంబ్లీలో సీఎం మాట్లాడుతున్న భాషను చూసిన తర్వాత వినాశకాలే విపరీత బుద్ధి అనే పెద్దలమాట గుర్తుకు వస్తోందన్నారు. 420 హామీలిచ్చి ఎగవేసిన పార్టీని 420 సార్లు ఉరితీయాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, నిరుద్యోగులకు ఏటా రెండు లక్షల ఉద్యోగాలిస్తామని హామీలిచ్చి మోసం చేసిన రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిని ఎన్నిసార్లు ఉరితీయాలని ప్రశ్నించారు. ఐటీకి, త్రిబుల్ ఐటీకి, బచావత్ ట్రైబ్యునల్‌కు, బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌కు తేడా తెలియని అజ్ఞాని రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో అడిగే వ్యక్తి అసెంబ్లీలో ఇరిగేషన్‌పై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదని, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ, అహంకార, ద్రోహపూరిత విధానాలను ప్రజల ముందు నిరంతరం ఎండగడతామని కేటీఆర్ పేర్కొన్నారు.

2036 ఒలింపిక్స్ నిర్వహణే లక్ష్యంగా..

'గత దశాబ్ద కాలంలో భారత్ 20కి పైగా అంతర్జాతీయ క్రీడా పోటీలకు వేదికగా నిలిచింది. అండర్- 17 ఫిఫా ప్రపంచకప్, హాకీ ప్రపంచకప్, అనేక ప్రపంచ స్థాయి చెస్ టోర్నీలను విజయవంతంగా నిర్వహించింది. 2030లో జరిగే కామన్వెల్త్ క్రీడలకు కూడా భారత్ ఆతిథ్యమివ్వనుంది. క్రీడాకారులకు మరింత గొప్ప అవకాశం కల్పించే దిశగా 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చేందుకు గట్టి ప్రయత్నం చేస్తున్నాం" అని ప్రధాని అన్నారు. ప్రభుత్వం క్రీడల బడ్జెట్‌ను ఎంతో పెంచిందని.. ప్రతిభాన్వేషణ, శిక్షణ, పౌష్టికాహారం, పారదర్శక సెలక్షన్‌కు ప్రాధాన్యమిస్తూ క్రీడాకారుల ప్రయోజనాలే లక్ష్యంగా క్రీడా విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని మోదీ అన్నారు. 2014 తర్వాత క్రీడల్లో భారత్ ప్రదర్శన నిలకడగా మెరుగుపడుతోందని.. మన క్రీడాకారుల ఆత్మవిశ్వాసం కూడా ఎంతో పెరిగిందని ఆయన పేర్కొన్నారు. జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 58 జట్లు పాల్గొంటున్నాయి.

నేడు అసెంబ్లీలో హిల్ట్‌పై చర్చ

మొదటి పేజి తరువాయి

దాంతో సోమవారం శాసనసభలో చర్చకు రాబోయే హిల్ట్ పాలసీలో ఏమైనా మార్పు చేర్పులు ఉంటాయా లేదా అని పారిశ్రామిక వర్గాల్లో చర్చ జరుగుతోంది. పారిశ్రామిక వేత్తలు కోరుతున్నట్లు కొత్త మార్గదర్శకాలు చేర్చబోతున్నారా అనేది ఆసక్తిగా మారింది. అసెంబ్లీలో చర్చ అనంతరం ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా, ఈ విధానాన్ని ప్రతిపక్షాలు లక్షల కోట్ల స్కాంగా ఆరోపించగా, ప్రభుత్వం కూడా దీటుగానే సమాధానమిచ్చింది. ఈ ప్రక్రియ బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందంటూ ఆరోపణలను తిప్పికొట్టింది. 'వారు చేస్తే పాలన.. మేము చేస్తే స్కాం ఎలా అవుతుంద'ని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ధ్వజమెత్తారు. తాము కేవలం యాజమాన్య హక్కులు ఉన్న వారికి మాత్రమే ఈ వెసులుబాటు కల్పిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. హిల్ట్ విధానం మూతపడిన పరిశ్రమల యజమాన్యాలకు మాత్రమే ఉపయోగకరమని పలువురు పారిశ్రామికవేత్తలు 'ఆంధ్రజ్యోతి' వద్ద అభిప్రాయం వ్యక్తం చేశారు. పరిశ్రమలను ఉన్న పళంగా మరో చోటుకు తరలించడం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. ప్రభుత్వం మొదట ఓఆర్ఆర్ అవతల పారిశ్రామికవాడలను ఏర్పాటుచేసి, మౌలిక సదుపాయాలు కల్పిస్తేనే ఈ ప్రక్రియ సజావుగా జరుగుతుందని పేర్కొన్నారు. దానికి తోడు భూవినియోగ మార్పు తప్పనిసరి కాదని చెప్పడంవల్ల కూడా పారిశ్రామికవేత్తల్లో మరింత గందరగోళం నెలకొందన్నారు. ప్రస్తుత పారిశ్రామికవాడల్లో కొందరు వినియోగ మార్పు చేసుకుని, మరికొందరు చేసుకోకపోతే.. చుట్టుపక్కల నివాస ప్రాంతాలు ఏర్పడితే అక్కడ కొనసాగాలనుకునే పరిశ్రమల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని పేర్కొన్నారు.

నల్లమల సాగర్ లింక్‌ను ఆపాల్సిందే

మొదటి పేజి తరువాయి

తెలంగాణ అభ్యంతరాలను పట్టించుకోకుండా నల్లమల సాగర్ 'ప్రీ ఫీజిబిలిటీ' రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సరికాదని పేర్కొంది. కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), గోదావరి బోర్డుకు దీనిపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరింది. సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ డీపీఆర్ తయారు చేస్తోందని, దీనికి ఎలాంటి పర్యావరణ అనుమతులు ఇవ్వకూడదని, అలాగే కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందకుండా ఆదేశాలివ్వాలని సుప్రీంకోర్టును అభ్యర్థించింది. కాగా, ముంబైలో సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు.

అసెంబ్లీ సాక్షిగా రేవంత్ అబద్ధాలు

తన మాట మీద గౌరవంతో ఆయన ఈ ప్రాజెక్టు పనులు ఆపారంటూ అందరి చెవిలో పూలు పెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు తప్పు అని, 2024లో ఏపీలో కూటమి సర్కారు రాకముందే కేంద్రం ఆ ప్రాజెక్టు పనులను నిలిపివేసినట్లు ఏపీ ప్రభుత్వం చెబుతోందని పేర్కొన్నారు. ఇప్పుడు రేవంత్ తలకాయ ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో 'నదీ జలాలు.. కాంగ్రెస్ ద్రోహాలు' అనే అంశంపై హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) ఇచ్చారు. తెలంగాణ సాగునీటి రంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం పగబట్టిందని, దశాబ్దాలుగా ఈ ప్రాంతానికి ఆ పార్టీ ద్రోహం చేస్తూనే ఉందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం, ఎన్‌జీటీతో పాటు పలుచోట్ల ఫిర్యాదులు చేస్తే.. అనుమతుల్లేని రాయలసీమ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలంటూ 2020లోనే ఆదేశాలు వచ్చాయని గుర్తుచేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఏపీలో జగన్ చేపట్టే ప్రాజెక్టు నిర్మాణాలను సమర్థించారంటూ రేవంత్ తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆయనకు సిగ్గు, శరం ఉంటే.. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలన్నారు.

గోదావరిలో 383 టీఎంసీలకు హక్కులు సాధించాం..

గోదావరి నదిలో నిజాం కాలంలోనే మనకు దక్కింది 252 టీఎంసీలు అని హరీశ్‌రావు తెలిపారు. 60 ఏళ్ల కాంగ్రెస్, టీడీపీ పాలనలో 265 టీఎంసీలు దక్కితే.. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక తొమ్మిదిన్నరేళ్లలో 383 టీఎంసీలకు హక్కులు సాధించామని చెప్పారు. కాంగ్రెస్, టీడీపీ కలిసి ఏటా సగటున 4.43 టీఎంసీలు సాధిస్తే.. బీఆర్ఎస్ హయాంలో ఏటా 40 టీఎంసీలు సాధించామన్నారు. మొదటి అపెక్స్ కౌన్సిల్ సమావేశంలోనే కొత్త ట్రైబ్యునల్ ఏర్పాటుపై ప్రశ్నించామని, పాలమూరు, డిండిని కొనసాగిస్తామని కేసీఆర్ అందులోనే చెప్పారని తెలిపారు. టెలిమెట్రీలను పెట్టాలని కేసీఆర్ 2016లోనే చెప్పారని, నీళ్ల విషయంలో చంద్రబాబును, జగన్‌ను నిలదీశారని పేర్కొన్నారు. అపెక్స్ కౌన్సిల్‌లో చర్చించిన అంశాలను పూర్తిగా చదవకుండా దాచిపెట్టి.. సగం పేరాగ్రాఫ్‌లు మాత్రమే చదివి అసెంబ్లీని రేవంత్ తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. పైగా, నిర్లజ్జగా ప్రజలను సైతం మభ్యపెట్టారని అన్నారు. కేంద్ర మంత్రి, జగన్‌ల సమక్షంలోనే పోతిరెడ్డిపాడును కేసీఆర్ వ్యతిరేకించారని, ఆ ప్రాజెక్టును ఆపకపోతే అలంపూర్ వద్ద ప్రాజెక్టు నిర్మిస్తామంటూ హెచ్చరించారని గుర్తుచేశారు. అలాంటిది ఏపీ ప్రాజెక్టులకు నీటి పంపిణీకి కేసీఆర్ ఒప్పుకొన్నారంటూ.. అసెంబ్లీ సాక్షిగా ఉత్తమ్ కట్టుకథలు, రేవంత్ పిట్టకథలు చెబుతున్నారని అన్నారు.

మేం 11 ప్రాజెక్టులకు డీపీఆర్ పంపాం..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 11 ప్రాజెక్టులకు డీపీఆర్‌లు పంపామని, అందులో 7 ప్రాజెక్టులకు అనుమతులు సాధించామని హరీశ్‌రావు తెలిపారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు పెండింగ్‌లో ఉందని, కాళేశ్వరం అదనపు టీఎంసీ అంబేద్కర్ వార్దా డీపీఆర్ వాపస్ వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ వచ్చాక పాలమూరురంగారెడ్డి వాపస్ వస్తే ఏమాత్రం స్పందించలేదన్నారు. రెండేళ్లలో కాంగ్రెస్ సర్కారు ఒక్క డీపీఆర్ కూడా పంపలేదని, మూడు డీపీఆర్‌లు తిరిగి వచ్చాయని, ఒక్క క్లియరెన్స్ కూడా తేలేకపోయారని విమర్శించారు. ఈ విషయంలో బీఆర్ఎస్ సక్సెస్ రేటు 60% ఉంటే.. కాంగ్రెస్ సక్సెస్ రేటు ఘోరంగా మైనస్ 30% ఉందని అన్నారు. కాంగ్రెస్, టీడీపీ ద్రోహం వల్లే కృష్ణాలో 299 టీఎంసీలు వచ్చాయని, కానీ.. గోదావరిలో 933 టీఎంసీలకు మనం అనుమతులు సాధించామని తెలిపారు. కృష్ణా పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లిచ్చిన ఘనత తమదేనన్నారు. కల్వకుర్తిలోనే 3.5 లక్షల ఎకరాలకు నీరందించినట్లు పేర్కొన్నారు. "కృష్ణాలో 50:50 వాటా ఇవ్వాలంటూ మా ప్రభుత్వం 28 లేఖలు రాసింది. అలాంటిది మేం మరణశాసనం రాశామని కాంగ్రెస్ అబద్ధాలాడుతున్నారు.. కేంద్రంపై పోరాటం చేసి, సుప్రీంకోర్టుకు వెళ్లి తెలంగాణ జలవాటా హక్కులను కాపాడుకున్నాం. సెక్షన్3 సాధించిందే కేసీఆర్" అని హరీశ్‌రావు వివరించారు. ఐదారు నెలల్లో 500600 టీఎంసీల నీళ్లు మనకు రాబోతున్నాయని తెలిపారు.

కాంగ్రెస్ కూడా ఒప్పుకొంది..

2023లో 66:34 ప్రస్తావన లేకుండానే అగ్రిమెంట్ చేశామని హరీశ్‌రావు అన్నారు. ఈ విధానానికి కాంగ్రెస్ కూడా ఒప్పుకొందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 202425లో కృష్ణానదిలో అతి తక్కువగా కేవలం 28.49 శాతం నీటిని వినియోగించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఏడేళ్లలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను 11.5 కిలోమీటర్లు తవ్వామని, దానికి రూ.1,358 కోట్లు ఖర్చు పెట్టామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండేళ్లలో కేవలం 18 మీటర్లు మాత్రమే తవ్విందని, అది కూడా కుప్పకూలితే.. ఇప్పటివరకు శవాలను కూడా బయటకు తీయలేకపోయిందని విమర్శించారు. శ్రీశైలంలో హక్కుల కోసం, నీటి వాటా దక్కించుకోవడం కోసమే ప్రాజెక్టు ఇన్‌టేక్‌ను జూరాల వద్ద కాకుండా శ్రీశైలానికి మార్చామని తెలిపారు. శ్రీశైలం, తుంగభద్రలో తెలంగాణ నీటి వాటాను దక్కించుకునేందుకు పాలమూరు రంగారెడ్డి సోర్స్‌ను తోక (జూరాల) వద్ద కాకుండా తల (శ్రీశైలం) వద్దకు మార్చాల్సి వచ్చిందన్నారు. ఎక్కువ మొత్తంలో వరద జలాలను తీసుకోవచ్చని, లేదంటే తెలంగాణకు జల నష్టమని పేర్కొన్నారు. అయితే దీనిని సీఎం రేవంత్‌రెడ్డి తప్పుబడుతూ.. ఏపీకి ప్రయోజనం కలిగే ఆలోచన చేస్తున్నారని ఆరోపించారు.

కేసీఆర్ ఆధ్వర్యంలో మరో జల పోరాటం

కృష్ణా నదీ జలాల విషయంలో నేరం చేసేది కాంగ్రెస్ అయితే.. నెపం బీఆర్ఎస్‌పై నెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు. "అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పినవి అబద్ధాలని సాక్ష్యాలతో సహా నేను బయట పెట్టినందుకు.. నన్ను అరెస్టు చేస్తారో, హత్య చేయిస్తారో, కేసుల్లో ఇరికిస్తారో" అని వ్యాఖ్యానించారు. అయితే తాను ఇటువంటి వాటికి భయపడేది లేదని, వాళ్లేం చేసినా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం ఎదుర్కొంటానని ప్రకటించారు. తమకు అధికారం ముఖ్యం కాదని, తెలంగాణ ప్రజల హక్కులు కాపాడటమే ముఖ్యమని స్పష్టం చేశారు. అసెంబ్లీలో తాము పీపీటీ ఇస్తే.. కాంగ్రెస్ బండారం బయట పడుతుందనే తమకు అవకాశం ఇవ్వలేదన్నారు. అయినా తాము ఊరుకోబోమని, కృష్ణా జలాల్లో కాంగ్రెస్ చేస్తున్న అన్యాయాన్ని ప్రజా క్షేత్రంలో ఎండగడతామని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో మరో జల పోరాటానికి శ్రీకారం చుడతామని ప్రకటించారు.

కాళేశ్వరంపై కక్ష.. పాలమూరుపై పగ..

ఇది 60 ఏళ్ల విద్రోహమని, ఘజల్ అలీ కమిషన్ వద్దన్నా.. బలవంతంగా ఆంధ్రాలో కలిపి తెలంగాణకు ద్రోహం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి మొదటి నుంచి కాంగ్రెస్ నంబర్‌వన్ శత్రువన్నారు. నాడు పాలమూరుకు మరణశాసనం రాసింది కాంగ్రెస్ కాదా? అని ప్రశ్నించారు. విభజన సమయంలో 11వ షెడ్యూల్‌లో పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు చేర్చలేదని నిలదీశారు. కేసీఆర్ అపర భగీరథుడిలా ప్రాజెక్టులు నిర్మిస్తే.. రేవంత్‌రెడ్డి వాటిని కుప్పకూల్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నిపుణుల సహకారంతో పాలమూరురంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టుకు కేసీఆర్ రూపకల్పన చేశారని, కానీ.. రెండు పిల్లర్లు కుంగిపోతే మొత్తం కాళేశ్వరాన్ని పండబెట్టారని ధ్వజమెత్తారు. రూ.100 కోట్ల నుంచి రూ.200 కోట్లు ఖర్చు పెడితే 56 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చే అవకాశం ఉంటే.. ఈ రెండేళ్లలో 2 రూపాయలు కూడా ఖర్చు పెట్టలేదని అన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు నాటి నుంచి కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు ద్రోహం చేశాయని, ఆ పరంపరనే రేవంత్ కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఈ ప్రాజెక్టును పండబెట్టేందుకే.. కొడంగల్, నారాయణపేట ప్రాజెక్టును రేవంత్‌ముందుకు తెచ్చారని ఆరోపించారు. ఉమ్మడి ఏపీలో 42 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో 5.71 లక్షల ఆయకట్టు, 93 వేల ఎకరాలు స్థిరీకరణకు తెస్తే.. బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో 31.51 లక్షల ఆయకట్టు స్థిరీకరణ, 17.24 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు తీసుకొచ్చిందని తెలిపారు. తాము 48.74 లక్షల ఎకరాల ఆయకట్టు సాధించామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 1956 నుంచి 2004 వరకు మనకు వచ్చిన ఆయకట్టు 36 లక్షల ఎకరాలేనని పేర్కొన్నారు.

కనీ వినీ ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహణ

గిరిజన సంప్రదాయాల చిరునామా సమ్మక్కసారలమ్మ గుడి
సీతక్కతో కలిసి వన దేవతలను దర్శించుకున్న పొంగులేటి
ఆలయ అభివృద్ధి, మహా జాతర ఏర్పాట్లపై కాంట్రాక్టర్లతో సమీక్ష
ములుగు/ఈకబురు,: సుందర శిల్పాలతో సమ్మక్కసారలమ్మ ఆలయ ప్రాంగణం గిరిజన సంస్కృతీ సంప్రదాయాల చిరునామాగా మారనున్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రి ధనసరి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకరలతో కలిసి మంత్రి పొంగులేటి ఆదివారం వన దేవతలను దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి, జంపన్నవాగు సుందరీకరణ పనులను పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశమై అభివృద్ధి పనుల పురోగతి, మహా జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ నెల 2831 తేదీల మధ్య సమ్మక్కసారలమ్మ మహా జాతరను చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించడానికి తమ ప్రభుత్వం సంకల్పించిందన్న పొంగులేటి.. ఈ నెల 12 కల్లా ఆలయ ప్రాకారం పిటిభీమ్స్ అమరిక, గద్దెల రాతిస్తంభాలపై బ్రాకెట్ల ఏర్పాటు, ఆలయ ప్రాంగణం నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఆ తర్వాత ఏ కాంట్రాక్టర్ వాహనం ఉన్నా సీజ్ చేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్. కేకన్‌ను ఆదేశించారు. సంక్రాంతి పండుగకు ముందు నుంచే ఈ నెలాఖరు వరకూ మేడారం ప్రాంతం విద్యుత్ కాంతుల వెలుగులో భక్తులకు కనువిందు చేయాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కాగా, ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధి పనులు చేపడుతూనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పొంగులేటి.. సూర్యానగర్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ.. పేదలకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. భవిష్యత్‌లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రూ.580 కోట్లతో మున్నేరు నదికి రిటైనింగ్ వాల్ యుద్ధ ప్రాతిపదికన రాబోయే వర్షాకాలం నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు

వెనిజులా అమెరికా చర్యతో ప్రపంచానికి పెను ముప్పు!

వెనిజులాపై అమెరికా చర్యను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న పరిణామాలపై ఇరుపక్షాలు సంయమనం పాటించాలని కోరుతున్నాయి. అమెరికా తన దాడులను కొనసాగిస్తే.. వెనిజులాకు మద్దతుగా పలు దేశాలు రంగంలోకి దిగే అవకాశం ఉందని, అదే జరిగితే ప్రపంచం పెను సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఉక్రెయిన్, అర్జెంటీనా వంటి దేశాలు మాత్రం వెనిజులాకు షాక్ ఇచ్చాయి. మదురో పాలన దేశంలో అన్ని విధాల హక్కులను అణిచివేసిందని, అందుకే ఈ అంశంపై తాము స్పందించలేమని స్పష్టం చేశాయి.
వెనిజులా సార్వభౌమాధికారాన్ని దెబ్బతీస్తే తాము మౌనంగా ఉండమని రష్యా హెచ్చరించింది. మిత్రదేశాన్ని ఒంటరి చేయబోమని స్పష్టం చేసింది. వెనిజులా వద్ద ఉన్న తమ S300 క్షిపణి వ్యవస్థలు అమెరికా దాడులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపింది. పరిస్థితి మరింత దిగజారకుండా సంప్రదింపుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. వెనిజులా ప్రజలకు, ప్రభుత్వానికి తమ మద్దతు ఉంటుందని, ఈ విషయమై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని రష్యా విదేశాంగశాఖ డిమాండు చేసింది.

చైనా..

వెనిజులా అధ్యక్షుడు మదురోను అమెరికా అదుపులోకి తీసుకోవడంపై చైనా తీవ్రంగా ఖండించింది. అమెరికా నిప్పుతో చెలగాటం ఆడుతోందని చైనా హెచ్చరించింది. వెనిజులా చైనాకు కీలక చమురు సరఫరాదారు. కాగా ఈ ప్రాంతంలో అమెరికా జోక్యం చేసుకుంటే తీవ్ర ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చింది.

బ్రిటన్ ..

వెనిజులాపై ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్‌తో బ్రిటన్‌కు సంబంధం లేదని ప్రధాని కీర్ స్టార్మర్ స్పష్టం చేశారు. ఈ అంశానికి సంబంధించి ట్రంప్ నుంచి మరిన్ని వివరాలు తెలుసుకుంటామన్నారు. అంతర్జాతీయ చట్టాలను సమర్థించడాన్ని తాము విశ్వసిస్తామని తెలిపారు.

స్పెయిన్..

అమెరికా వెనిజులా ఉద్రిక్తతలను తగ్గించాలని స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ సూచించారు. ఇరు దేశాలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అంతర్జాతీయ చట్టాలను, ఐరాస చార్టర్‌ను గౌరవించాలని సూచించారు.

ఐక్యరాజ్యసమితి..

అమెరికా, వెనిజులా దేశాల మధ్య నెలకొన్న పరిణామాలపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇరుపక్షాలు సంయమనం పాటించాలని కోరింది. ఒకవేళ అమెరికా తన దాడులను కొనసాగిస్తే.. రష్యా, చైనా నేరుగా వెనిజులాకు మద్దతుగా రంగంలోకి దిగే అవకాశం ఉందని తెలిపింది. అదే జరిగితే ఇది ప్రపంచాన్ని ఒక పెను సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

ఐరోపా కూటమి..

వెనిజులా అమెరికా ఉద్రిక్త వాతావరణంపై శాంతియుత, ప్రజాస్వామ్యయుత, సమ్మిళిత పరిష్కారాన్ని కోరుకుంటున్నామని ఐరోపా కూటమి అధ్యక్షులు ఆంటోనియో కోస్టా చెప్పారు. ప్రజాస్వామిక మార్పు కోసం వెనిజులా ప్రజలకు మద్దతుగా నిలుస్తామని ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్ లెయెన్ తెలిపారు.

క్యూబా..

వెనిజులాపై అమెరికా దాడులను అంతర్జాతీయ సమాజం ఖండించాలని క్యూబా కోరింది. తమ ప్రాంతంలో శాంతిని అమెరికా దారుణంగా భగ్నం చేసిందని క్యూబా దేశాధ్యక్షుడు మిగెల్ డియాజ్‌కానెల్ బెర్ముడెజ్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి నేరపూరిత దాడేనని అన్నారు.

కొలంబియా..

వెనిజులాపై ట్రంప్ చర్యల నేపథ్యంలో తమ దేశ సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరిస్తున్నామని కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో చెప్పారు.ఓఏఎస్ (ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్), ఐక్యరాజ్య సమితిని వెంటనే సమావేశం కావాలని కోరారు.

చిలీ..

వెనిజులాపై అమెరికా చేసిన దాడి కలవరపెడుతోందని చిలీ అధ్యక్షుడు గాబ్రియల్ బోరిక్ అన్నారు. ట్రంప్ చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

ఉక్రెయిన్..

వెనిజులా ప్రజలకు సాధారణ జీవితం, భద్రత, శ్రేయస్సు, గౌరవం పొందే అవకాశం ఉండాలని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రి సిబిహా కోరారు. అయితే మదురో పాలన అన్ని విధాల హక్కులను అణిచివేసిందని, ఎన్నికల రిగ్గింగ్, నిరసనకారులపై హింసకు పాల్పడినందుకు తాము మదురో ప్రభుత్వ చట్టబద్ధతను గుర్తించలేమని పేర్కొంది.

అర్జెంటీనా..

వెనిజులాపై అమెరికా దాడులను అర్జెంటీనా సమర్థించింది. అధ్యక్షుడు జేవియర్ మిలే 'లాంగ్ లివ్ ఫ్రీడం' అన్నారు. అర్జెంటీనా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడో మాత్రం దాడులపై స్పందించేందుకు నిరాకరించారు.

ఆత్మగౌరవ పర్వం.. వెయ్యేళ్ల అఖండ విశ్వాసం

ఏడాదిలో వెయ్యేళ్లు పూర్తవుతున్నాయి. గజనీ మహమ్మద్ 1026 జనవరిలో క్రూర, హింసాత్మక దండయాత్రలో భాగంగా ఈ ఆలయంపై దాడి చేశాడు. ప్రజల భక్తివిశ్వాసాలకు, నాగరికతకు ప్రతీక అయిన ఈ ఆలయాన్ని ధ్వంసం చేయజూశాడు. అయితే, సోమనాథ్‌కు పూర్వ వైభవం దిశగా ఏళ్లపాటు సాగిన అవిరళ కృషి ఫలితంగా వెయ్యేళ్ల తర్వాత కూడా ఈ ఆలయ దివ్య దీప్తి ప్రపంచవ్యాప్తంగా ప్రకాశిస్తోంది. ఇటువంటి ప్రయత్నాల్లో ఒక ఘట్టానికి 2026లో 75 సంవత్సరాలు పూర్తవుతాయి.
సోమనాథ్... ఈ మాట చెవినబడగానే మన మనసు పులకరిస్తుంది. సగర్వ భావన కలుగుతుంది. ఇది భారతీయాత్మ అనంత స్పందన. ఈ అద్భుత ఆలయం పశ్చిమ భారత తీరంలోని గుజరాత్ రాష్ట్రం ప్రభాస్ పటాన్ అనే ప్రదేశాన్ని పావనం చేస్తోంది. దేశంలోని 12జ్యోతిర్లింగాల ప్రాశస్త్యాన్ని 'ద్వాదశ జ్యోతిర్లింగ' స్తోత్రం ప్రస్తుతిస్తుంది. 'సౌరాష్ట్రే సోమనాథం చ...' అంటూ ఆరంభమయ్యే ఈ స్తోత్రం, తొలి జ్యోతిర్లింగ నెలవుగా సోమనాథ్ నాగరికత, ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ శ్లోకం జ్యోతిర్లింగ మహత్తును ఇలా చాటిచెబుతుంది.
సోమలింగం నరో దృష్ట్వా సర్వపాపైః ప్రముచ్యతే!
లభతే ఫలం మనోవాంఛితం మృతః స్వర్గం సమాశ్రయేత్!!
అంటే ''సోమనాథ్ శివలింగ దర్శన మాత్రాన జీవుడు పాప విముక్తుడై సదాశయాలను నెరవేర్చి, మరణానంతరం స్వర్గ ప్రాప్తినొందుతాడు'' అని అర్థం. కానీ, లక్షలాది భక్తజనం భక్తిప్రపత్తులతో నీరాజనాలు అర్పించిన ఈ సోమనాథ్‌పై దురదృష్టవశాత్తూ విదేశీ దురాక్రమణదారులు దండయాత్రలు చేశారు. ఈ నేపథ్యంలో సోమనాథ ఆలయానికి 2026 సంవత్సరం ప్రత్యేకమైనది. ఈ ఐతిహాసిక పుణ్యక్షేత్రంపై తొలి దాడికి ఈ ఏడాదిలో వెయ్యేళ్లు పూర్తవుతున్నాయి. గజనీ మహమ్మద్ 1026 జనవరిలో క్రూర, హింసాత్మక దండయాత్రలో భాగంగా ఈ ఆలయంపై దాడి చేశాడు. ప్రజల భక్తివిశ్వాసాలకు, నాగరికతకు ప్రతీక అయిన ఈ ఆలయాన్ని ధ్వంసం చేయజూశాడు. అయితే, సోమనాథ్‌కు పూర్వ వైభవం దిశగా ఏళ్లపాటు సాగిన అవిరళ కృషి ఫలితంగా వెయ్యేళ్ల తర్వాత కూడా ఈ ఆలయ దివ్య దీప్తి ప్రపంచవ్యాప్తంగా ప్రకాశిస్తోంది. ఇటువంటి ప్రయత్నాల్లో ఒక ఘట్టానికి 2026లో 75 సంవత్సరాలు పూర్తవుతాయి. ఆలయ పునరుద్ధరణ అనంతరం 1951 మే 11వ తేదీన అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షాన నిర్వహించిన కార్యక్రమంలో భక్తులకు జ్యోతిర్లింగ భాగ్యం కల్పిస్తూ ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. సోమనాథ్‌పై వెయ్యేళ్ల నాటి తొలి దండయాత్ర, దురాక్రమణదారుల క్రూరత్వం, పుణ్యక్షేత్ర విధ్వంసం వంటి అమానుష ఘట్టాలను వివిధ చారిత్రక గ్రంథాలు సవివరంగా నమోదు చేశాయి. ప్రతి పంక్తిలోనూ బట్టబయలయ్యే హింస, క్రూరత్వం వెయ్యేళ్లు గడిచినా మరపురాని విషాద భారాన్ని మన మనోఫలకంపై మోపుతాయి. భారతదేశంపైన, ప్రజల మనోధైర్యం మీద అది చూపిన పెను దుష్ప్రభావాన్ని ఒకసారి ఊహించండి. సముద్ర తీరంలోని సోమనాథ్ ఆలయం అమేయ ఆర్థిక శక్తితో సమాజానికి సాధికారతనిచ్చింది. నాటి సమాజంలోని సముద్ర వ్యాపారులు, నావికులు సోమనాథ్ వైభవ గాథలను దేశదేశాలకు విస్తృతంగా మోసుకెళ్లారు. అయినప్పటికీ, తొలి దాడికి సహస్రాబ్ది పూర్తయ్యాక కూడా సోమనాథ గాథ విధ్వంస నిర్వచనంగా నిలవక పోవడంపై నేనెంతో గర్విస్తున్నాను. ఈ ఆలయం నేడు కోట్లాది భరతమాత బిడ్డల అఖండ ధైర్యానికి నిర్వచనంగా నిలుస్తోంది.ఎన్నడో వెయ్యేళ్ల కిందట 1026లో మొదలైన మధ్యయుగపు అనాగరిక దండయాత్ర, ఇతరులను కూడా సోమనాథ్‌పై పదేపదే దాడులకు ప్రేరేపించింది. దేశ ప్రజలను, సంస్కృతిని దాస్య శృంఖలాల్లో బంధించే ప్రయత్నాలకు నాంది పలికింది. కానీ, ఆలయంపై దాడి జరిగిన ప్రతి సందర్భంలోనూ రక్షణ కుడ్యంలా నిలిచి, ఆత్మార్పణకూ వెరవని వీర పుత్రులు, పుత్రికలు ఎందరో ఉన్నారు. దాడి జరిగిన ప్రతిసారి మనదైన గొప్ప నాగరికతకు వారసులుగా వారు పుంజుకుంటూ తరతరాలుగా ఆలయ పునర్నిర్మాణం, పునరుజ్జీవనానికి పాటుపడుతూనే వచ్చారు. ఇటువంటి మహనీయులలో అహల్యాబాయి హోల్కర్ ప్రముఖులు. సోమ్‌నాథ్‌లో భక్తులు ప్రార్థనలు చేసుకునేలా ఆమె అందించిన కృషి వెలకట్టలేనిది. స్వామి వివేకానంద 1890దశకంలో సోమనాథ్‌ను సందర్శించినపుడు అనిర్వచనీయ అనుభూతికి లోనయ్యారు. నాటి తన అనుభవాన్ని 1897లో చెన్నై నగరంలో ఓ కార్యక్రమం సందర్భంగా ఈ విధంగా వెలిబుచ్చారు ''దక్షిణ భారతంలోని ప్రాచీన ఆలయాలతోపాటు గుజరాత్‌లోని సోమనాథ్ వంటివి మనకు అపార జ్ఞానప్రదాతలు. ఎన్నో పుస్తకాలు వివరించలేని జాతి చరిత్రపై మనకు మరింత లోతైన అవగాహనను అందిస్తాయి. వంద దాడులను భరించిన గుర్తులతోనే కాకుండా వంద పునరుజ్జీవన చిహ్నాలతో ఈ ఆలయాలు ఎంత వైభవంగా నిలిచాయో గమనించండి. నిరంతర విధ్వంసం, శిథిలాల నుంచి నిరంతర పునరుజ్జీవనంతో మునుపటి రీవితో ఎంత శక్తిమంతంగా విలసిల్లుతున్నాయో చూడండి! అదే జాతీయ మనోభావన... జాతీయ జీవన స్రవంతి. అనుసరిస్తే అది అమేయ యశస్సు వైపు మనల్ని నడిపిస్తుంది. ఆ జీవన స్రవంతిని వీడితే ఫలితం మరణమే! ఆ మార్గం వదిలిపెడితే ఆత్మనాశనం, వినాశమే!''స్వాతంత్ర్యానంతరం ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సోమనాథ ఆలయ పునర్నిర్మాణ పవిత్ర బాధ్యతను స్వీకరించారు. 1947లో దీపావళి వేళ ఆ ప్రాంతంలో ఆయన పర్యటించారు. అక్కడి పరిస్థితులను చూసి చలించిపోయిన సర్దార్ పటేల్.. అక్కడే ఆలయాన్ని పునర్నిర్మిస్తామని ప్రకటించారు. చివరికి 1951 మే 11న సోమనాథ్‌లో భవ్యమైన ఆలయ ద్వారాలు భక్తుల కోసం తెరచుకున్నాయి. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆ వేడుకకు హాజరయ్యారు. ఈ చారిత్రక ఘట్టాన్ని వీక్షించాలని కలలుగన్న యోధుడు సర్దార్ సాహెబ్ ఆ సమయానికి భౌతికంగా ఈ లోకంలో లేరు. కానీ, ఆయన స్వప్నం సాకారమై దేశం ఎదుట సగర్వంగా నిలిచింది. నాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ పరిణామం పట్ల ఉత్సాహం చూపలేదు. విశిష్టమైన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి, మంత్రులు పాల్గొనడం ఆయనకు ఇష్టం లేదు. ఈ కార్యక్రమం భారత్‌పై ప్రతికూల ముద్ర వేసిందని నెహ్రూ వ్యాఖ్యానించారు. కానీ రాజేంద్ర ప్రసాద్ తన నిర్ణయానికి దృఢంగా కట్టుబడి ఉన్నారు. అనంతర పరిణామాలు చరిత్ర పుటల్లో ఉన్నాయి. సర్దార్ పటేల్‌కు ఎంతో అండగా నిలిచిన కె.ఎం. మున్షీని స్మరించుకోకపోతే సోమనాథ్ గాథ అసంపూర్ణమే అవుతుంది. 'సోమనాథ: ది షైన్ ఎటర్నల్' గ్రంథంతో పాటు సోమనాథ్‌పై ఎన్నో సమాచార భరిత, విజ్ఞానదాయకమైన రచనలు చేశారు. నిజానికి, మున్షీ తన గ్రంథ శీర్షికలో చెప్పినట్టు ఆత్మనిత్యత్వాన్నీ, ఉన్నత భావాల శాశ్వతత్వాన్నీ బలంగా విశ్వసించే గొప్ప నాగరికత మనది. 'నైనం ఛిందన్తి శస్త్రాని' అని గీతలో చెప్పినట్టు.. అది ధ్వంసం చేయ శక్యంగాని అజరామరత్వమని మనం బలంగా నమ్ముతాం. మన నాగరికత అజేయ స్ఫూర్తికి సోమనాథ్‌ను మించిన ఉదాహరణ మరొకటి లేదు. ఎన్నో అవరోధాలనూ, ఆటుపోట్లనూ ఎదుర్కొని వైభోపేతంగా నిలిచిన సోమనాథ్ కన్నా మిన్నగా మరేది దీన్ని వివరించగలదు?
పందల ఏళ్ల దాడులనూ, వలసవాద దోపిడీనీ తట్టుకొని నిలబడి..నేడు ప్రపంచ వృద్ధిలో అత్యంత ఆశాజనకమైన దేశంగా ఎదిగిన భారత ప్రగతిలోనూ ఇదే స్ఫూర్తి తొణికిసలాడుతోంది. నేడు భారత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందంటే.. మన విలువలు, భారతీయుల దృఢ సంకల్పమే దానికి మూలం. ప్రపంచం ఆశతో, ఆశాభావంతో భారత్‌ను చూస్తోంది. సృజనాత్మకత నిండిన మన యువతపై విశ్వాసంతో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. మన కళ, సంస్కృతి, సంగీతం, పండుగలు ఇప్పుడు విశ్వవ్యాప్తమవుతున్నాయి. యోగా, ఆయుర్వేదం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తున్నాయి.ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నకొన్ని అత్యంత తీవ్రమైన సవాళ్లకు భారత్ పరిష్కారాలను చూపుతోంది.అనాది కాలం నుంచి వివిధ వర్గాల ప్రజలను సోమనాథ్ ఏకం చేస్తోంది. శతాబ్దాల కిందటే పూజ్య జైన సన్యాసి కలికాల సర్వజ్ఞ హేమచంద్రాచార్య సోమనాథ్‌కు వచ్చారు. అక్కడ ప్రార్థన అనంతరం.. 'భవబీజాంకురజననా రాగాద్యాఃక్షయముపగతా యస్య' అనే శ్లోకాన్ని ఆయన చెప్పాడంటారు. అంటే ''లౌకిక కర్మ బీజాలను నశింపజేసే వాడికీ.. రాగద్వేషాలనూ, సమస్త క్లేశాలనూ తుడిచిపెట్టే వాడికీ వందనాలు'' అని అర్థం. నేడు మన మనస్సులోనూ, ఆత్మలోనూ ఒక బలమైన చైతన్యాన్ని రగిలించే అద్భుత శక్తి సోమనాథ్‌కు ఉంది. 1026లో మొదటి దాడి జరిగి వెయ్యేళ్లు గడిచినా.. సోమనాథ్ వద్ద సాగరం నేటికీ అంతే గంభీరంగా గర్జిస్తోంది. సోమనాథ్ తీరాన్ని తాకే అలలు అద్భుతమైన కథను చెబుతున్నాయి. ఆటంకాలెన్నెదురైనా...ఆ అలల మాదిరిగానే మళ్లీ సోమనాథ అభ్యుదయం తథ్యం. నాటి దురాక్రమణదారులు నేడు గాలిలో కలిసిన ధూళి కణాలయ్యారు. వారి పేర్లు విధ్వంసానికి పర్యాయపదాలుగా మిగిలాయి. సోమనాథ్ మాత్రం దిగంతాలకు అతీతంగా దేదీప్యమై వెలుగులు విరజిమ్ముతోంది. 1026నాటి దాడితో ఏమాత్రమూ చెక్కుచెదరని ఆ అజేయమైన స్ఫూర్తిని మనకు గుర్తు చేస్తూనే ఉంటుంది. ద్వేషం, మతోన్మాదాలకు తాత్కాలికంగా ధ్వంసం చేసే శక్తి ఉండవచ్చు. కానీ సత్యం, ధర్మంపై అచంచలమైన విశ్వాసం అమరత్వాన్ని సృజించగలవు. సోమనాథ్ ఒక ఆశా గీతం.వెయ్యేళ్ల కిందట దాడికి గురై, ఆ తర్వాత కూడా నిరంతర దాడులను ఎదుర్కొన్న సోమనాథ ఆలయం మళ్లీ మళ్లీ సగర్వంగా నిలిచినట్టే.. మనం కూడా పరాయి దండయాత్రలకు ముందున్న, వెయ్యేళ్ల కిందటి మన దేశ మహా వైభవాన్ని పునరుద్ధరించుకుని తీరుతాం. సోమనాథ మహాదేవుడి ఆశీస్సులతో, వికసిత భారత నవసంకల్పంతో మనం ముందుకు సాగుతున్నాం. విశ్వకల్యాణమే పరమావధిగా.. మన నాగరికతా స్ఫూర్తి దిశానిర్దేశం చేస్తోంది.
జై సోమనాథ్!
ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సోమనాథ ఆలయ పునర్నిర్మాణ పవిత్ర బాధ్యతను స్వీకరించారు. 1951 మే 11న సోమనాథ్‌లో భవ్యమైన ఆలయ ద్వారాలు భక్తుల కోసం తెరచుకున్నాయి. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆ వేడుకకు హాజరయ్యారు. నాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ పరిణామం పట్ల ఉత్సాహం చూపలేదు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి, మంత్రులు పాల్గొనడం ఆయనకు ఇష్టం లేదు. ఇది భారత్‌పై ప్రతికూల ముద్ర వేసిందని నెహ్రూ వ్యాఖ్యానించారు.



మొదటి పేజీ తరువాయి

ప్రమాదంలో 'ఓటు'

నల్లకుంట, ఈకబురు: దేశ పౌరుడిగా గుర్తింపునిచ్చే ఓటు ప్రమాదంలో పడిందని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ టి.రజని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును, రాజకీయాన్ని నిర్దేశించేది ఓటు అయినప్పుడు.. దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'సర్‌సిటిజెన్స్ ఓటింగ్ రైట్' అంశంపై జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో ఓట్లను తొలగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని 354, 357 చట్టం ప్రకారం ఓటు తొలగించాల్సి వస్తే ముందుగా నోటీసు పంపించి వివరణ తీసుకోవాల్సి ఉంటుందన్నారు.అలాంటిదేమీ లేకుండా నేడు ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ ఓట్లను అన్యాయంగా తొలగిస్తున్నారన్నారు. రాజకీయ విశ్లేషకుడు పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ... ఓట్ల తొలగింపు కారణంగా భారతీయ రాజకీయ స్వరూపం మారనుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓట్ల తొలగింపు విధ్వంసాన్ని ఆదిలోనే అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మరో రాజకీయ విశ్లేషకుడు తెలకపల్లి రవి మాట్లాడుతూ... 'సర్' అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కాదని, స్పెషల్ ఇంటెన్సివ్ రిమూవర్ అని ఎద్దేవా చేశారు.

అస్సామ్ స్క్రీనింగ్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా ప్రియాంక

ఈకబురు,: కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. అస్సామ్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ పార్టీ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీకి కీలక బాధ్యతలు అప్పగించింది(Assam Screening Committee Chairperson Priyanka Gandhi). దీంతో ఆమె.. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించే స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. గతంలో ఉత్తర్ ప్రదేశ్ బాధ్యతల నుంచి తప్పుకున్న తర్వాత ప్రియాంకకు లభించిన తొలి సంస్థాగత బాధ్యత ఇదే కావడం విశేషం. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్(AICC Chief Secretary KC Venu Goal) ఉత్తర్వులు జారీచేశారు. ప్రియాంక కమిటీలో లోక్‌సభ సభ్యులు ఇమ్రాన్ మసూద్, సప్తగిరి శంకర్, సిరివెల్ల ప్రసాద్‌లు మెంబర్స్‌గా ఉన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖరారు, ఎన్నికల ముందు జరగాల్సిన అంతర్గత సంప్రదింపులు వంటి వాటిని ఈ కమిటీ నిర్వహించనుంది.
అస్సామ్‌తో పాటు 2026లో ఎన్నికలు జరగనున్న మరో మూడు రాష్ట్రాలు, ఓ కేంద్రపాలిత ప్రాంతానికీ ఛైర్మన్లను నియమించింది ఏఐసీసీ. అందులో భాగంగా పశ్చిమ్ బెంగాల్ స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఆ పార్టీ సీనియర్ నేత బీకే. హరిప్రసాద్‌కు(BK Hari Prasad) బాధ్యతలు అప్పగించింది. ఇక.. కేరళ బాధ్యతలను రాజ్యసభ మాజీ సభ్యులు మధుసూదన్ మిస్త్రీకి (Madhusudhan Mistry); తమిళనాడు, పుదుచ్చేరిలకు ఛత్తీస్‌గఢ్ మాజీ ఉప ముఖ్యమంత్రి త్రిభువనేశ్వర్ సారన్ సింగ్ దేవ్‌లకు(TS Singh Deo) అప్పగిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది.
అస్సామ్‌లో గత ఎన్నికల్లో(Assam Elections) కాంగ్రెస్‌కు ఆశించిన స్థాయి ఫలితాలు రాలేదు. ఈ నేపథ్యంలో కొత్త ఎత్తుగడలో భాగంగా ఆ రాష్ట్రంలో జయకేతనం ఎగురవేసే దిశగా ప్రియాంక గాంధీకి బాధ్యతలు అప్పగించింది అధిష్ఠానం. ఆ రాష్ట్రంలో మొత్తం 126 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది బీజేపీ(BJP) నేతృత్వంలోని ఎన్డీయే(NDA) కూటమి. అయితే.. ఎన్డీయే కూటమికి పోటీగా కాంగ్రెస్(Congress పార్టీ.. ఏఐయూడీఎఫ్(AIUDF) వంటి ప్రాంతీయ పార్టీలతో కలసి బరిలోకి దిగనుంది. ఈ నేపథ్యంలో ప్రియాంక గాంధీకి స్క్రీనింగ్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

బీఆర్ఎస్‌లో తోకే కుక్కను ఊపుతోంది!

సూర్యాపేట,ఈకబురు,: సాధారణంగా కుక్క తన తోకను ఊపుతుందని.. కానీ బీఆర్ఎస్‌లో తోకనే కుక్కను ఊపే పరిస్థితి వచ్చిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సభ్యులు హరీశ్‌ను తిడితే.. బీఆర్ఎస్ వారందరినీ సభకు రాకుండా హరీశ్‌రావు సొంత నిర్ణయంతో సమావేశాలను బహిష్కరించారని ఆరోపించారు. మరి కాంగ్రెస్ వాళ్లు కేసీఆర్‌ను తిడితే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. హరీశ్‌రావు బీఆర్ఎస్‌లో ఓ గ్రూపును తయారు చేసుకుంటున్నారని.. బాయ్‌కాట్ డ్రామా కచ్చితంగా ఆయనదేనని తాను బలంగా నమ్ముతున్నానని చెప్పారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దురాజ్‌పల్లిలో కవిత మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలను బహిష్కరించాలన్న నిర్ణయం హరీశ్‌రావు తీసుకున్నదా? లేక బీఆర్ఎస్ పార్టీ నిర్ణయమా? అనేది ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు.ఒకవేళ అది కేసీఆర్, కేటీఆర్ నిర్ణయమైతే క్షమించరాని తప్పుచేసినట్లేనని.. అసెంబ్లీలో మాట్లాడే అవకాశం వదిలి బయట సభలు పెడితే ఎవరు నమ్ముతారని పేర్కొన్నారు. ప్రతిపక్షమే లేకుండా సభ జరగడంతో పాలకపక్షం అడ్డగోలుగా అబద్ధాలు చెప్పి

ఐటీ, మెట్రోల నుంచి.. చిన్న నగరాలకు

దేశీయ ఐటీ రంగ నియామకాల్లో చిన్న నగరాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. ఇప్పటికే పెద్ద నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న అంతర్జాతీయ సంస్థలు, దేశీయ దిగ్గజాలు.. ఇప్పుడు చిన్న నగరాలకు విస్తరిస్తున్నాయి. జనవరిలో నియామకాల కోసం ఐటీ రంగ కంపెనీల నుంచి వస్తున్న ప్రకటనలు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయి. గతేడాది జనవరి కంటే, ఈ నెలలో ఐటీ ఉద్యోగ నియామక ప్రకటనల్లో 24% తగ్గుదల నమోదైంది. 2021 జనవరి తర్వాత టెక్ నియామకాలు ఈ స్థాయిలో పడిపోవడం ఇది రెండోసారి. ఉద్యోగ నియామకాల సంస్థ ఎక్స్‌ఫెనో విడుదల చేసిన 'యాక్టివ్ టెక్ జాబ్స్ ఔట్‌లుక్‌ఇండియా' తాజా నివేదిక 'ఐటీ రంగంలో నియామక ప్రక్రియ ఇంకా మందగమనంలోనే ఉందని' పేర్కొంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 1.03 లక్షల ఐటీ ఉద్యోగాలే భర్తీకి అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది. 2022లో ఐటీ నియామకాలు గరిష్ఠ స్థాయిలో ఉన్నప్పుడు, జనవరిలోనే దాదాపు 2.60 లక్షల ఉద్యోగాలు అందుబాటులో ఉండేవి. అప్పటితో పోలిస్తే, ప్రస్తుతం నియామకాల ప్రకటనలు 60% క్షీణించాయి. 2025 డిసెంబరుతో పోల్చి చూసినా జనవరిలో ఉద్యోగాల సంఖ్య 1% తగ్గిందని నివేదిక పేర్కొంది. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి, ఐటీ వ్యయాల్లో కోత వంటివే నియామకాల తగ్గుదలకు కారణమని నివేదిక పేర్కొంది. మొత్తం ఖాళీల్లో 79,000 వరకు పూర్తిస్థాయి ఉద్యోగాలున్నాయి. వీటి సంఖ్య నెలవారీగా 5%, వార్షిక ప్రాతిపదికన 24% తగ్గింది. ప్రారంభ స్థాయి తాజా నియామకాలు కొంత ఊరట కలిగిస్తున్నాయి. జనవరిలో 14,000 ఉద్యోగాలు నమోదైనా, గత ఏడాది ఇదే కాలంలో పోలిస్తే ఇవీ 18% తక్కువగా ఉన్నాయి. ఐటీ సేవల కంపెనీల్లో నియామకాలు 18% తగ్గి, 41,000 ఖాళీలకు పరిమితమయ్యాయి.

--జీసీసీలే ఆశాకిరణం....

ఈ పరిస్థితుల్లోనూ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) నుంచి ఉద్యోగ నియామకాల్లో సానుకూలత కనిపిస్తోంది. నెలవారీగా 13%, వార్షికంగా 7% వృద్ధితో 17,000 ఉద్యోగాలను భర్తీ చేసే ఆలోచనతో ఇవి ఉన్నాయి. ఇంజినీరింగ్, కోర్, టెక్ విభాగాలు నియామకాల్లో ఆధిపత్యం కొనసాగిస్తున్నా.. డిమాండ్ ఏడాది కాలంలో 37 శాతానికి పడిపోయింది. కన్సల్టింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ వంటి అనుబంధ విభాగాల్లోనూ ఉద్యోగాలు తగ్గాయి.

--చిన్న నగరాల్లో 30% వృద్ధి....

ప్రధాన ఐటీ హబ్‌లైన హైదరాబాద్, బెంగళూరు, దిల్లీఎన్‌సీఆర్ వంటి నగరాల్లో నియామకాలు 49% తక్కువగా ఉన్నాయని నివేదిక తెలిపింది. అయితే రెండో, మూడో శ్రేణి నగరాల్లో నియామక ప్రకటనలు 30% పెరగడం గమనార్హం. ఐటీ ఉద్యోగాలు, మెట్రో నగరాల నుంచి చిన్న పట్టణాలకు విస్తరిస్తున్నాయనే దానికి ఇది సంకేతమని నివేదిక పేర్కొంది.

--ఆఫీసుకు రావాల్సిందే....

పని విధానంలోనూ భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఉద్యోగాల్లో 70 శాతానికి పైగా ఆఫీసు నుంచే పని చేయాలనే నిబంధన విధిస్తున్నాయి. ఐటీ నియామకాల మందగమనానికి అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితులూ కారణమని, ఎక్స్‌ఫెనో సహ వ్యవస్థాపకుడు కమల్ కారంత్ విశ్లేషించారు. గతంలో ఉన్న నియామక వేగాన్ని మళ్లీ అందుకోవడం ఇప్పట్లో కష్టంగానే కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు.

గిగ్ నమూనాతో రైడర్లపై ఒత్తిడి లేదు

-ఎటర్నల్ సీఈఓ దీపిందర్ గోయల్

ఎటర్నల్ యాజమాన్యంలోని జొమాటో, బ్లింకిట్ సంస్థల వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ గిగ్ వర్క్ నమూనాను మరోసారి వెనకేసుకొచ్చారు. గిగ్ వర్కర్ల వేతనం, పని పరిస్థితులపై వరుసగా ఎక్స్‌లో పోస్టులు పెట్టారు. రైడర్లపై ఈ నమూనాతో ఒత్తిడి లేదని, సౌకర్యవంతమైన షెడ్యూళ్లు, సంక్షేమ ప్రయోజనాలు గిగ్ పనిని చాలా మందికి నమ్మకమైన ఆదాయ వనరుగా మారుస్తాయని తెలిపారు. ఇటీవల గిగ్ వర్కర్ల సమ్మెలో భాగంగా 10 నిమిషాల డెలివరీ సేవలను రద్దు చేయాలన్న డిమాండ్ వినిపించింది. దీనిపై ఆయన తన ఎక్స్ పోస్ట్‌లో సమర్థించుకున్నారు. తక్కువ వేతనం, సామాజిక భద్రత వంటి అంశాలు చర్చకు రాగా వాటిపైనా తాజాగా వివరణ ఇస్తూ వరుస పోస్టులు పెట్టారు. '2025లో జొమాటో, బ్లింకిట్‌లు డెలివరీ భాగస్వాములకు బీమా కవరేజీ కోసం రూ.100 కోట్లకు పైగా ఖర్చు చేశాయి. 2025లో జొమాటోలో డెలివరీ భాగస్వామికి టిప్స్ మినహా సగటు గంట ఆదాయం రూ.102గా ఉంది. 2024లో రూ.92తో పోలిస్తే ఇది 10.9 శాతం ఎక్కువ. సుదీర్ఘకాలంలో కూడా ఈపీహెచ్ స్థిరమైన వృద్ధిని కనబరిచింద'ని పోస్టు చేశారు.

--బీమా మద్దతు ఎందుకు అందలేదు?.....

దీపిందర్ గోయల్ పోస్టులపై తెలంగాణ గిగ్ వర్కర్స్ యూనియన్ స్పందించింది. జొమాటో/బ్లింకిట్ గిగ్ నమూనా, వేతన చెల్లింపులు, 10 నిమిషాల్లో డెలివరీలు తదితర వాటిపై టీజీపీడబ్ల్యూయూ అధ్యక్షుడు షేక్ శాలుద్దీన్ విమర్శించారు. నికర ఆదాయం, ప్రయోజనాల లేమి, భద్రతా ఒత్తిళ్లు, అలసట వంటి వాటిపై దృష్టి సారించాలని సూచించారు. ఇంధనం/నిర్వహణ ఖర్చులు 20 శాతం తీసివేస్తే నికర ఆదాయం గంటకు రూ.81 వస్తోందని తెలిపారు. అంటే రోజుకు 10 గంటల పాటు నెలలో 26 రోజులు పని చేస్తుంటే నెలకు రూ.21,000 లభిస్తోందని వివరించారు. పీఎఫ్/ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా పథకాలు వర్తించడం లేదన్నారు. పెయిడ్ లీవ్, గ్యారెంటీడ్ ప్రమాద బీమా కూడా లేవని పేర్కొన్నారు. ఇటీవల 10 నిమిషాల డెలివరీ ఒత్తిడితో హైదరాబాద్‌లో ఒక రైడర్ ప్రమాదం బారిన పడితే 24 గంటలు గడిచినా బీమా మద్దతు లభించలేదన్నారు. 10 నిమిషాల్లో డెలివరీ రైడర్లపై ఒత్తిడి సృష్టించనపుడు ప్రమాద బీమా మద్దతు 10 నిమిషాల్లో ఎందుకు అందడం లేదని ప్రశ్నించారు.

రూపాయి.. ఈ ఏడాది ఎందాకా?

-క్షీణిస్తే రూ.93కు.. పుంజుకుంటే రూ.87.50కు

-అమెరికా- భారత్ వాణిజ్య ఒప్పందంతోనే దిశానిర్దేశం.. కోటి ఉద్యోగాల కొత్త సంవత్సరం

భారత్‌పై అమెరికా భారీగా విధించిన సుంకాల ప్రభావంతో 2025లో డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ సుమారు 5% పతనమైంది. గత మూడేళ్లలోనే దేశీయ కరెన్సీకి ఇదే అత్యధిక క్షీణత. ఆసియాలో పేలవ ప్రదర్శన కనబరచిన దేశాల కరెన్సీల్లో ఒకటిగానూ రూపాయి నిలిచింది. డిసెంబరులో రూ.91.0775 వద్ద కొత్త జీవనకాల కనిష్ఠాన్ని కూడా తాకింది. భారత్‌అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం సాధ్యమైనంత త్వరగా కుదరక పోతే.. రూపాయి బలహీనతలు ఇక్కడితో ఆగకపోవచ్చని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

--ఆర్‌బీఐ జోక్యం మాటేమిటి?

అమెరికాభారత్ వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి నెలకొన్న తరుణంలో.. రూపాయి కదలికల విషయంలో ఆర్‌బీఐ జోక్యం ఎలా ఉండొచ్చన్నదే కీలకం కానుంది. గతేడాది రూపాయి విషయంలో జోక్యం చేసుకునేందుకు సమర్థ వ్యూహాలను ఆర్‌బీఐ అనుసరించలేదనే అభిప్రాయం ఉంది. అయితే ఆర్‌బీఐ వద్ద విదేశీ మారకపు నిల్వలు భారీగా తగ్గడం, డాలరుకు అధిక గిరాకీ నేపథ్యంలో ఒకవేళ అమెరికా అధిక సుంకాలు కొనసాగితే రూపాయి విలువను ఆర్‌బీఐ మరింత పడనిచ్చే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

--ఒప్పందం కుదిరినా..

అమెరికాతో భారత్‌కు వాణిజ్య ఒప్పందం కుదిరినప్పటికీ.. రూపాయి మారకపు విలువ పెరిగే విషయంలో మరీ అంత సానుకూల అంచనాతో లేమని కొందరు విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే.. ఒప్పందం అనంతరం ఒకవేళ రూపాయి పుంజుకున్నా, విదేశీ మారకపు నిల్వలను పెంచుకునే ఉద్దేశంతో డాలర్లను కొనేందుకే ఆర్‌బీఐ ప్రాధాన్యం ఇస్తుందని చెబుతున్నారు. ఈ కారణం వల్ల రూపాయి విలువ పుంజుకోవడం పరిమితంగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు.

--2026లో ఎలా ఉండొచ్చు..

ప్రస్తుత సంవత్సరంలో రూపాయి కదలికలకు ప్రధానంగా భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన పరిణామాలే దిశానిర్దేశం చేయనున్నాయి. ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదరకుంటే.. 2026లో డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 8993 శ్రేణిలో చలించవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ ఒప్పందం కుదిరితే 87.5088కు పుంజుకునే అవకాశం ఉంటుందంటున్నారు. వాణిజ్య ఒప్పందం కుదిరినా.. భారత వస్తువులపై సుంకాలను 1520 శాతానికి అమెరికా తగ్గించినప్పుడే సానుకూల పరిణామంగా చూడాలని అభిప్రాయపడుతున్నారు.

కోటి ఉద్యోగాల కొత్త సంవత్సరం

-నియామకాల బాటలో కార్పొరేట్ సంస్థలు

-భారీ ప్రణాళికల్లో గోద్రేజ్, టాటా, మోతీలాల్ ఓస్వాల్

కొత్త ఏడాదిలో భారీ సంఖ్యలో నియామకాలకు దేశంలోని కంపెనీలు సిద్ధమవుతున్నాయి. గతేడాది కంటే ఈ ఏడాది ఉద్యోగాల సృష్టి అధికంగా ఉండొచ్చని స్టాఫింగ్ సేవల సంస్థ టీమ్‌లీజ్ అంచనా వేస్తోంది. బృందాల విస్తరణ, క్యాంపస్ నియామకాల పునరుద్ధరణ, వైవిధ్యమైన లక్ష్యాలపై కంపెనీలు దృష్టి పెట్టడం ఇందుకు కారణమని చెబుతోంది.

--అన్ని విభాగాల్లోనూ సందడి

2026లో 11.2 కోట్ల ఉద్యోగాలను దేశీయ కార్పొరేట్ రంగం సృష్టించొచ్చని పేర్కొంది. 2025లో ఈ అంచనా 80 లక్షలు కోటి మధ్య ఉంది. కొత్త నైపుణ్యాలకు ఉన్న గిరాకీకి అనుగుణంగా నియామక ప్రణాళికలను కంపెనీలు విస్తృతం చేస్తున్నాయని, అదే సమయంలో అన్ని విభాగాల్లో ఉద్యోగులను పెంచుతున్నట్లు హెచ్‌ఆర్ వర్గాలు వెల్లడించాయి.

--ఈవై ఇండియాలో..

భారీ సంఖ్యలో నియామకాల కోసం చూస్తున్న సంస్థల్లో నైపుణ్య సేవల కంపెనీ ఈవై ఇండియా ఉంది. 2026 జూన్ కల్లా 14,000 15,000 మందిని నియమించుకోవడానికి సన్నాహాలు చేస్తున్నట్లు కంపెనీ చీఫ్ హెచ్‌ఆర్ అధికారి ఆర్తి దువా తెలిపారు. కంపెనీకి క్యాంపస్ నియామకాలు ఎప్పుడూ కీలకమన్నారు. బిజినెస్ స్కూల్స్, ఇంజినీరింగ్ కళాశాలలు, లా కాలేజీలు, అండర్ గ్రాడ్యుయేట్ కార్యక్రమాల నుంచి ఏటా 2,000 మందిని కంపెనీ నియమించుకుంటుంది. ప్రస్తుతం కంపెనీకి దేశంలో 50,000 మంది ఉద్యోగులు ఉన్నారు.

--డియాజియోలో..

డిజిటల్, సరఫరా కార్యకలాపాలు, విభాగాల విస్తరణ వంటి వృద్ధికి సంబంధించిన అంశాల్లో సామర్థ్యాలకు అనుగుణంగా నియామకాలు ఉంటాయని డియాజియో ఇండియా సీహెచ్‌ఆర్‌ఓ శిల్పా పేర్కొన్నారు. లింగ వైవిధ్యాన్ని మెరుగుపరచాలని కంపెనీ చూస్తోంది. ప్రస్తుతం కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల్లో 30%, నాయకత్వ పదవుల్లో 31% చొప్పున మహిళలు ఉన్నారు.

--ఇతర కంపెనీలు సైతం..

-చర్ధమాన, భవిష్యత్‌కు అవసరమైన ఉద్యోగుల నియామకాలకు టాటా మోటార్స్ మొగ్గుచూపుతోంది. బ్యాటరీ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వాహనాలు, హైడ్రోజన్ ఇంధనం, ఇంజినీరింగ్, ఆర్ అండ్ డీ, వాణిజ్య కార్యకలాపాలు, కస్టమర్ సర్వీస్ వంటి విభాగాల్లో నియామకాలపై దృష్టి పెట్టింది.
-నియామకాల వ్యూహంలో భాగంగా వైవిధ్యమైన శ్రామికశక్తిని గోద్రేజ్ కన్జూమర్ ప్రోడక్ట్స్ ఆశిస్తోంది. దివ్యాంగులు, ఎల్‌జీబీటీక్యూ, సిస్ మహిళల ప్రాతినిధ్యాన్ని 31% నుంచి 2026 27కు 33 శాతానికి పెంచాలని భావిస్తోంది.
-టెక్, డేటా సైన్స్, ఏఐ, సపోర్ట్ ఉద్యోగుల కోసం చూస్తున్నట్లు మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వెల్లడించింది. నాయకత్వ పదవుల్లో మహిళలను పెంచాలని భావిస్తున్నట్లు తెలిపింది.
-కొత్త నియామకాలతో పాటు ప్రస్తుత ఉద్యోగుల నైపుణ్యాలను పెంచడానికి పెట్టుబడులు కొనసాగిస్తామని ఎక్కువ శాతం కంపెనీలు స్పష్టం చేశాయి.

టైటన్ ఐప్లస్ కళ్లద్దాలకు ఫొటోఫ్యూజన్ ఎక్స్ సాంకేతికత

వినియోగదార్ల కళ్ల సంరక్షణకు, కంటి చూపును మరింత మెరుగుపర్చే ఉద్దేశంతో జీస్ ఇండియా విజన్ కేర్‌తో టైటన్ ఐప్లస్ జట్టుకట్టింది. ఇందులో భాగంగా జీస్‌కు చెందిన ఫొటోఫ్యూజన్ ఎక్స్ ఫొటోక్రోమిక్ లెన్స్ సాంకేతికతను ఉపయోగించుకోనుంది. దేశవ్యాప్తంగా ఉన్న తన విక్రయ కేంద్రాల్లోని లెన్స్ విభాగాలకు దీనిని అందుబాటులోకి తెచ్చినట్లు టైటన్ ఐప్లస్ తెలిపింది. వెలుతురు పరిస్థితులకు తగ్గట్లుగా అంటే.. ఎండలో వెళ్తున్నప్పుడు సన్‌గ్లాసెస్‌లా, ఇంట్లో ఉన్నప్పుడు క్లియర్ గ్లాసెస్‌లా కళ్లద్దాలు మారేందుకు ఈ సాంకేతికత ఉపయోగపడుతుంది. కళ్లకు హానికరమైన బ్లూలైట్, అల్ట్రావైలెట్ (యూవీ) రేడియేషన్ నుంచి రక్షణ కల్పించేందుకు కూడా ఇది తోడ్పడుతుందని టైటన్ సీఈఓ(ఐ కేర్) ఎన్ ఎస్ రాఘవన్ తెలిపారు. జీస్ ఫొటో ఫ్యూజన్ ఎక్స్ సాంకేతికతను టైటన్ ఐప్లస్ ఉపయోగించుకోవడం వల్ల దేశవ్యాప్తంగా ఫొటోక్రోమిక్ లెన్సెస్ లభ్యత పెరుగుతుందని, భారత వినియోగదార్ల రోజువారీ కళ్లద్దాల ఎంపికలో ఒక కీలక మార్పుగానూ ఇది నిలుస్తుందని జీస్ ఇండియా విజన్ కేర్‌కు చెందిన రోహన్ పాల్ తెలిపారు.

సౌర, పవన విద్యుత్ ఒకేచోట

-హైబ్రిడ్ పద్ధతే కీలకం,

-కేపీగ్రూపు ఛైర్మన్ఫరూక్‌జి.పటేల్



పర్యావరణహితంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా మారుతోందని కేపీ గ్రూపు ఛైర్మన్ ఫరూక్ జి.పటేల్ అన్నారు. గతంలో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులు విడివిడిగా ఉండేవని, రాబోయే దశాబ్దంలో హైబ్రిడ్ పద్ధతి ఈ రంగాన్ని సమూలంగా మారుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇంధన ఉత్పత్తిలో ఉండే అంతరాయాలను ఈ వ్యవస్థలు తొలిగిస్తాయన్నారు. ఫలితంగా గ్రిడ్ నిర్వహణ సులభతరం అవుతుందన్నారు. పారిశ్రామిక అవసరాల కోసం నిరంతర హరిత ఇంధన సరఫరా జరుగుతుందని వివరించారు. భారత సౌర విద్యుత్ రంగంలో అధిక విద్యుత్ సామర్థ్యంతో ఉన్నబైఫేషియల్ మాడ్యూళ్లు (రెండు వైపుల నుంచీ సౌర శక్తిని గ్రహించేవి) కీలకం కానున్నాయని పేర్కొన్నారు. దీంతో పాటు విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు స్థల ఎంపిక దగ్గర్నుంచి, వాతావరణ అంచనాలు, నిర్వహణ ఖర్చులను తగ్గించడంలో కృత్రిమ మేధ పాత్ర పెరగనుందని తెలిపారు. పగలు ఉత్పత్తి అయ్యే విద్యుత్తును నిల్వ చేసి, అవసరమైనప్పుడు వాడుకునేందుకు బ్యాటరీ వ్యవస్థలూ ముఖ్యమని పేర్కొన్నారు. 2030 నాటికి స్వచ్ఛ ఇంధన లక్ష్యాన్ని చేరుకోవాలంటే, పరిశ్రమ వర్గాలు కేవలం ప్రాజెక్టుల విస్తరణకే పరిమితం కావద్దన్నారు. సరఫరా వ్యవస్థను స్థానికీకరించడంపైనా దృష్టి పెట్టాలని సూచించారు. దేశీయంగా తయారీ సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా అంతర్జాతీయ ధరల హెచ్చుతగ్గుల ప్రభావం తగ్గుతుందని పేర్కొన్నారు. నైపుణ్యమున్న శ్రామిక శక్తిని తయారు చేయడం, డిజిటల్ సామర్థ్యాలను పెంచుకున్నప్పుడే అంతర్జాతీయ సంస్థలతో భారతీయ కంపెనీలు పోటీ పడగలవని ఫరూక్ పటేల్ విశ్వాసం వ్యక్తం చేశారు.

రజనీ 173..

దర్శకుడు ఖరారు

కథానాయకుడు రజనీకాంత్ 173వ చిత్రాన్ని కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకి తొలుత సి. సుందర్‌ను దర్శకుడిగా ప్రకటించినప్పటికీ ఆ తర్వాత తను దర్శకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. దీంతో ఇప్పుడీ చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశాన్ని 'డాన్' ఫేమ్ శిబి చక్రవర్తి అందుకున్నారు. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ శనివారం అధికారికంగా ప్రకటించింది. ఇది మంచి ఎంటర్‌టైన్‌మెంట్, అద్భుతమైన విజువల్స్‌తో ప్రపంచవ్యాప్తంగా ఉన్న రజనీ అభిమానులకు స్పెషల్ ట్రీట్‌గా ఉంటుందని.. త్వరలోనే రెగ్యులర్ చిత్రీకరణ మొదలవుతుందని.. వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకొస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి. దీనికి అనిరుధ్ సంగీతమందిస్తున్నారు. ఇతర తారాగణం, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు.

ఎలిగెంట్ లుక్‌లో

టాలీవుడ్ హీరోయిన్..



'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన రకుల్ ప్రీత్ సింగ్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఇక ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే వరుస విజయాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. అలా రామ్ చరణ్, ఎన్టీఆర్, అల్లు అర్జున్, రవితేజ, మహేష్ బాబు వంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి క్రేజ్ సంపాదించింది.

ఇక 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్', 'లక్ష్యం', 'సరైనోడు', 'నాన్నకు ప్రేమతో', 'ధ్రువ' వంటి సూపర్ హిట్స్‌తో టాలీవుడ్‌లో టాప్ రేంజ్‌లో నిలిచింది. అయితే ఈ మధ్య రకుల్‌కి టాలీవుడ్‌లో అవకాశాలు కరువయ్యాయి. దీంతో బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తుంది. ఇక ఈ భామ పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే నిర్మాత జాకీ భగ్నానిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. అప్పటినుంచి భర్తతో మ్యారేజ్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తుంది.ఇదిలా ఉంటే.. తాజాగా రకుల్ తన ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ షేర్ చేసింది. అందులో బేబీ పింక్ కలర్ లెహంగాలో బుట్టబొమ్మలా రెడీ అయింది. జుట్టు విరబోసుకొని, ఎలిగెంట్ లుక్‌లో సూపర్ క్యూట్ అనిపించింది. ఇక ఈ పిక్స్‌కు 'హలో, నూతన సంవత్సరం. దయతో, ప్రశాంతంగా మరియు గులాబీ రంగులో ఉందాం' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. ఇక దీన్ని చూసిన నెటిజన్లు గార్జియస్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

'దిల్ దియా'... ఓ నగ్న సత్యం!

ధునిక సంబంధాల్ని నిజాయతీగా ఆవిష్కరించే ప్రయత్నమే మా చిత్రం అంటున్నారు పూర్ణనాయుడు. ఆయన నిర్మాతగా... చైతన్యరావు ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'దిల్ దియా'. ఏ నెక్స్ట్ ట్రూత్... అనేది ఉపశీర్షిక. కె.క్రాంతిమాధవ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇరా, సఖి, జెస్సీ కథానాయికలు. మణిచందన, ప్రమోదిని, వీరశంకర్ కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం చిత్రీకరణ చేసుకొంటున్న ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని ప్రముఖ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేశారు. పోస్టర్ చాలా ఆసక్తికరంగా, లోతైన భావాన్ని చెప్పేలా ఉందంటూ అభినందించారు. 'ఓనమాలు'తో ప్రయాణం మొదలుపెట్టిన క్రాంతిమాధవ్ 'పరల్డ్ ఫేమస్ లవర్' తర్వాత తెరకెక్కిస్తున్న చిత్రమిది. ప్రేమ, మోహం, వైఫల్యం, సాన్నిహిత్యం, ఆత్మగౌరవం తదితర అంశాలతో ముడిపడిన కథని నేటి తరానికి నచ్చేలా దర్శకుడు చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని, ప్రేమ, భావోద్వేగాల సంక్లిష్టతని ఇందులో ఆవిష్కరించే తీరు బాక్సాఫీస్‌కి కొత్త భాషను పరిచయం చేసేలా ఉంటుందని సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: పి.జి.విందా, సంగీతం: ఫణికల్యాణ్, కూర్పు: రా షా (రవి శశాంక్), ప్రొడక్షన్ డిజైన్: చిన్నా.

బెల్లంకొండ.... 'రామమ్'

గత ఏడాది 'కిష్కింధపురి'తో విజయాన్ని అందుకున్నారు యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఈ ఏడాది వరస సినిమాలలో సందడి చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. శనివారం సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ఆయన సినిమాలకు సంబంధించిన కొత్త విశేషాలను వెల్లడించాయి ఆయా చిత్రబృందాలు. శ్రీనివాస్ హీరోగా 'రామమ్' అనే కొత్త చిత్రాన్ని ప్రకటించారు. లోకమాన్య దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని వేణు దోనేపూడి నిర్మిస్తున్నారు. ఇది ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. సాయి శ్రీనివాస్ ఇందులో అకీరా అనే పాత్రలో కనిపించనున్నట్లు శనివారం విడుదల చేసిన ప్రీలుక్‌తో స్పష్టత ఇచ్చారు. సాయి శ్రీనివాస్ నటిస్తోన్న మరో చిత్రం 'హైందవ'. లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని మహేశ్ చందు నిర్మిస్తున్నారు. సంయుక్తా మేనన్ కథానాయిక. ఈ సినిమా నుంచి కొత్త లుక్‌ని విడుదల చేశారు. అందులో తను ఓ చేతిలో గొడ్డలి.. మరో చేతిలో మండుతున్న ముసుగుతో యాక్షన్ కోణంలో కనిపించారు. బ్యాగ్రౌండ్‌లో మెరిసే కళ్లతో దూసుకొస్తున్న వరాహరూపం ఆసక్తి రేకెత్తించింది. ఆయన నటిస్తోన్న మరో చిత్రం 'బైసన్ నాయుడు' నుంచీ ఓ కొత్త స్టిల్ విడుదలైంది.

తిరిగెళ్లే ఆలోచనే లేదు..

'ప్రజలకు మంచి చేస్తానంటూ ఇందులోకి రాకు.. నిన్ను నువ్వు కాపాడుకొని పారిపో..'' అంటూ విజయ్‌కు సవాల్ విసురుతున్నాడు ప్రతినాయకుడు. మరి దీన్ని ఆయనెలా తిప్పికొట్టారో తెలియాలంటే 'జన నాయకుడు' సినిమా చూడాల్సిందే. విజయ్ హీరోగా నటించిన ఈ చిత్రానికి హెచ్.వినోద్ దర్శకత్వం వహించారు. పూజా హెగ్డే, మమితా బైజు, బాబీ దేఒల్ కీలక పాత్రలు పోషించారు. శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ''చితక్కొట్టడంలో కూడా రికార్డు ఉన్న వాడి పేరు విన్నావా? అతనే దళపతి.. ముట్టుకోకు ముక్కలు చేసేస్తాడు'' అంటూ తండ్రీకూతుళ్ల అనుబంధం, రాజకీయాలు లాంటి అంశాల చుట్టూ తిరుగుతున్న ఈ ట్రైలర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. 'నిన్ను నాశనం చేస్తాను.. అవమానిస్తాను అని ఎవడు చెప్పినా తిరిగెళ్లే ఆలోచనే లేదు..ఐయామ్ కమింగ్' అని ఆఖర్లో విజయ్ చెప్పిన డైలాగ్ సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ఈ నెల 9న థియేటర్లలోకి రానుంది.

'జెట్లీ'తో మార్నింగ్ షోనే ఫుల్‌మీల్స్ పెడతాం!



''విశ్వదాభిరామా.. ఇంతకీ నేనెవడ్రా మామా'' అంటున్నారు సత్య. ఇప్పుడాయన హీరోగా రితేశ్ రానా తెరకెక్కిస్తున్న చిత్రం 'జెట్లీ'. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో చిరంజీవి, హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. రియా సింఘా కథానాయిక. వెన్నెల కిశోర్, అజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా వేసవికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం రాత్రి హైదరాబాద్‌లో గ్లింప్స్ విడుదల చేశారు. ఆద్యంతం రితేశ్ మార్క్ సెటైరికల్ కామెడీతో..సత్య కామెడీ టైమింగ్‌తో గ్లింప్స్ ఆద్యంతం నవ్వించింది. ఈ ప్రచార చిత్రం ఆఖర్లో వెన్నెల కిశోర్ ''నువ్వు హీరోవా.. టైర్ వన్నా.. టైర్ టూనా.. టైర్ త్రీనా'' అని ప్రశ్నించగా..సత్య ''జనరల్ కంపార్ట్‌మెంట్'' అని బదులివ్వడం నవ్వులు పూయించింది. ఈ సందర్భంగా దర్శకుడు రితేశ్ రానా మాట్లాడుతూ.. ''ఒక దర్శకుడిగా నాకు జన్మనిచ్చింది సత్య. తన అభిమానులందరికీ ఒక మాట చెప్తున్నా. మీకు ఉదయం హెవీ బ్రేక్ ఫాస్ట్ చేసే అలవాటు లేకపోతే మార్నింగ్ షోకి రాకండి. ఎందుకంటే ఈ చిత్రంతో మేము మార్నింగ్ షోనే ఫుల్ మీల్స్ పెడతాం'' అన్నారు. ''వినూత్నమైన కాన్సెప్ట్‌తో రూపొందుతున్న చిత్రమిది. సినిమా అంతా విమానంలోనే చిత్రీకరిస్తున్నాం. ఇప్పటికే 60శాతం చిత్రీకరణ పూర్తయింది. వేసవిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం'' అన్నారు. హీరో సత్య మాట్లాడుతూ.. ''ఈ చిత్రంలో హీరో అంటూ ఏమీ ఉండదు. యాక్షన్‌లోనూ కామెడీని ఫీల్ అవుతారు. ఈ సినిమా కోసం నాన్‌చాక్ నేర్చుకున్నా'' అన్నారు. ఈ కార్యక్రమంలో రియా సింఘా, చెర్రీ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణ అభిమానులకు గుడ్‌న్యూస్.. ఓటీటీలో 'అఖండ2'..

బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ 'అఖండ2: తాండవం' (Akhanda 2: Thaandavam). డిసెంబరులో విడుదలైన ఈ మూవీ బాలకృష్ణ అభిమానులను విశేషంగా అలరించింది. అఘోరాగా బాలకృష్ణ నటన, బోయపాటి టేకింగ్, సనాతన ధర్మం ప్రాముఖ్యతను తెలియజేస్తూ తీర్చిదిద్దిన సన్నివేశాలు అలరించాయి. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. సంక్రాంతి కానుకగా ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో (Netflix) జనవరి 9వ తేదీ (akhanda 2 ott release date) నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ పోస్ట్ పెట్టింది. ఈ చిత్రంలో సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలీ మల్హోత్రా తదితరులు నటించారు.

కథేంటంటే..

టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది. శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కి దిగుతారు. వాళ్లు తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్రస్నానం చేసిన చాలామంది కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ని కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ని నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రవులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షించేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. జనని ఆపదలో ఉన్న విషయం అఘోరాకి ఎలా తెలిసింది? శత్రువుల్ని అఘోరా ఎలా ఎదిరించి, భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని ఎలా చాటి చెప్పారు? జననికీ, అనంతపురం ఎమ్మెల్యే బాల మురళీకృష్ణ (బాలకృష్ణ)కీ సంబంధం ఏమిటి? అన్నది చిత్ర కథ.



చరిత్ర సృష్టించిన రుతురాజ్

టీమిండియా అప్ కమింగ్ స్టార్, మహారాష్ట్ర కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఓ అద్భుతమైన రికార్డు సాధించాడు. దేశవాలీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో అత్యంత వేగంగా 100 సిక్సర్లు పూర్తి చేసిన ఆటగాడిగా నిలిచాడు. రుతు కేవలం 55 ఇన్నింగ్స్‌ల్లోనే సిక్సర్ల సెంచరీ పూర్తి చేశాడు. గతంలో ఈ రికార్డు కర్ణాటక ఆటగాడు మనీశ్ పాండే పేరిట ఉండేది. మనీశ్‌కు ఈ మైలురాయిని తాకేందుకు 99 ఇన్నింగ్స్‌లు పట్టింది.

వీహెచ్‌టీ చరిత్రలో మనీశ్ తర్వాత 100 సిక్సర్ల మార్కును తాకిన రెండో ఆటగాడు కూడా రుతురాజే. రుతురాజ్ సాధించిన ఈ సిక్సర్ల రికార్డు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రస్తుత వీహెచ్‌టీ ఎడిషన్‌లో రుతు 100 సిక్సర్ల రికార్డును సాధించాడు. ఈ ఎడిషన్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న రుతు.. ఓ సెంచరీ, హాఫ్ సెంచరీ చేశాడు.

ఓవరాల్‌గా లిస్ట్‌ఏ క్రికెట్‌లో ఘనమైన ట్రాక్ రికార్డు ఉన్న రుతు.. తాజాగా సౌతాఫ్రికాతో వన్డేలో టీమిండియా తరఫున అద్భుత శతకం బాదాడు. అయినా అతనికి త్వరలో న్యూజిలాండ్‌తో జరుగబోయే వన్డే సిరీస్‌లో అవకాశం రాలేదు. చాలాకాలం క్రితమే రుతు భారత టీ20 ఫార్మాట్ నుంచి ఔటయ్యాడు.

ప్రస్తుత పరిస్థితుల్లో టీమిండియాలో విపరీతమైన పోటీ ఉన్న కారణంగా రుతు అద్భుతంగా రాణిస్తున్నా అవకాశాలు రావడం లేదు. త్వరలో రుతు ఐపీఎల్ 2026లో సీఎస్‌కేకు నాయకత్వం వహించనున్నాడు. కొద్ది రోజుల క్రితం వరకు రుతు సీఎస్‌కే కెప్టెన్సీ కూడా ఊడుతుందని ప్రచారం జరిగింది. అయితే మేనేజ్‌మెంట్ ఇతనిపై భరోసా ఉంచింది.

విజయ్ హజారే ట్రోఫీ.. తిలక్ శతకం

–హైదరాబాద్ బోణీ

కెప్టెన్ తిలక్ వర్మ (109; 118 బంతుల్లో 6×4, 3×6) శతకం సాధించడంతో విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ బోణీ కొట్టింది. ఈ టోర్నీలో వరుసగా నాలుగు మ్యాచ్‌లు ఓడిన హైదరాబాద్.. శనివారం గ్రూప్‌బి మ్యాచ్‌లో చండీగఢ్‌ను 136 పరుగుల తేడాతో చిత్తు చేసింది. మొదట హైదరాబాద్ 9 వికెట్ల కు 286 పరుగులు చేసింది. తిలక్‌తో పాటు అభిరథ్ రెడ్డి (71) రాణించాడు. జగ్‌జీత్ (3/43), రోహిత్ (2/64), హర్‌తేజస్వి (2/47), విషు (2/58) హైదరాబాద్‌ను కట్టడి చేశారు. బదులుగా చండీగఢ్ 37.4 ఓవర్లలో 150 పరుగులకే ఆలౌటైంది. సన్యమ్ (46) టాప్‌స్కోరర్. రక్షణ్ రెడ్డి (3/34), నితేశ్ రెడ్డి (2/27), మిలింద్ (2/20) ప్రత్యర్థికి కళ్లెం వేశారు.

--ఆంధ్ర హ్యాట్రిక్ ఓటమి.... ఆంధ్ర ఓటమి బాట వీడట్లేదు. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఓడింది. ఆలూర్‌లో జరిగిన గ్రూప్‌డి మ్యాచ్‌లో అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ ప్రదర్శన చేయడంతో 7 పరుగుల తేడాతో గుజరాత్ చేతిలో పరాజయం చవిచూసింది. మొదట గుజరాత్ 9 వికెట్లకు 318 పరుగులు చేసింది. అక్షర్ పటేల్ (130; 111 బంతుల్లో 10×4, 5×6) సెంచరీ చేశాడు. విశాల్ (70), రవి బిష్ణోయ్ (31) కూడా రాణించారు. సత్యనారాయణ రాజు (4/53), నితీశ్‌కుమార్ రెడ్డి (2/65), ఆంజనేయులు (2/45) ఆకట్టుకున్నారు. ఛేదనలో ఆంధ్ర పోరాడినా.. 311/7కే పరిమితమైంది. జ్ఞానేశ్వర్ (102; 125 బంతుల్లో 9×4, 3×6) సెంచరీ చేసినా.. జట్టును గెలిపించలేకపోయాడు. రవి బిష్ణోయ్ (3/64), అక్షర్ పటేల్ (2/27), అర్జున్ (2/69) ఆంధ్రను దెబ్బ కొట్టారు. 5 మ్యాచ్‌ల్లో ఆంధ్రకు ఇది నాలుగో ఓటమి.

--హార్దిక్ విధ్వంసం.... హార్దిక్ పాండ్య (133; 92 బంతుల్లో 8×4, 11×6) మెరుపు శతకం సాధించినా.. రాజ్‌కోట్‌లో విదర్భతో గ్రూప్‌బి మ్యాచ్‌లో బరోడా 9 వికెట్ల తేడాతో ఓడింది. మొదట బరోడా 9 వికెట్ల కు 293 పరుగులు చేసింది. ఒక దశలో ఆ జట్టు 71/5తో కష్టాల్లో పడింది. ఈ స్థితిలో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన హార్దిక్.. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా.. ఎడాపెడా బౌండరీలు బాదాడు. స్పిన్నర్ పార్థ్ రేఖడే వేసిన 39వ ఓవర్లో అతడు విశ్వరూపం చూపించాడు. వరుసగా 6, 6, 6, 6, 6, 4తో 34 పరుగులు రాబట్టాడు. ఈ క్రమంలోనే లిస్ట్‌ఎలో తొలి శతకాన్ని అందుకున్నాడు. తొలి 66 పరుగులను 62 బంతుల్లో చేసిన హార్దిక్.. సెంచరీ చేయడానికి మరో 6 బంతులే తీసుకోవడం విశేషం. విదర్భ బౌలర్లలో యశ్ ఠాకూర్ (4/64) ఆకట్టుకున్నాడు. అమన్ (150 నాటౌట్; 121 బంతుల్లో 17×4, 4×6) భారీ సెంచరీ సాధించడంతో విదర్భ 41.4 ఓవర్లలో ఒక్క వికెటే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ధ్రువ్ షోరే (65 నాటౌట్) రాణించాడు.

--పడిక్కల్ జోరు.... విజయ్ హజారే ట్రోఫీలో దేవ్‌దత్ పడిక్కల్ సెంచరీల మీద సెంచరీలు బాదుతున్నాడు. అయిదు మ్యాచ్‌ల్లో అతడు నాలుగు శతకాలు సాధించాడు. పడిక్కల్ (108; 120 బంతుల్లో 8×4, 3×6) జోరుతో అహ్మదాబాద్‌లో త్రిపురతో గ్రూప్‌ఎ మ్యాచ్‌లో కర్ణాటక 80 పరుగుల తేడాతో గెలిచింది. మొదట కర్ణాటక 7 వికెట్లకు 332 పరుగులు చేసింది. అభినవ్ మనోహర్ (79), రవిచంద్రన్ సమ్రాన్ (60), కేఎల్ రాహుల్ (35) రాణించారు. అభిజిత్ సర్కార్ (4/40) సత్తా చాటాడు. ఛేదనలో త్రిపుర 49 ఓవర్లలో 252 పరుగులకే ఆలౌటైంది. స్వప్నిల్ సింగ్ (100) సెంచరీ చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. విజయ్ కుమార్ (3/54), త్రేయస్ గోపాల్ (3/33) ప్రత్యర్థిని కట్టడి చేశారు. మరోవైపు ఝార్ఖండ్‌తో మ్యాచ్‌లో సంజు శాంసన్ (101; 95 బంతుల్లో 9×4, 3×6), రోహన్ కన్నుమ్మల్ (124; 78 బంతుల్లో 8×4, 11×6) శతకాలతో చెలరేగడంతో కేరళ 8 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట ఝార్ఖండ్ 7 వికెట్ల కు 311 పరుగులు చేసింది. కుమార్ కుశాగ్ర (143; 137 బంతుల్లో 8×4, 7×6) సెంచరీ సాధించాడు. శాంసన్, రోహన్ శతకాలతో కేరళ 42.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. సర్వీసెస్‌తో మ్యాచ్‌లో దిల్లీ కెప్టెన్ రిషబ్ పంత్ (67 నాటౌట్; 37 బంతుల్లో 4×4, 6×6), ప్రియాంశ్ ఆర్య (72; 45 బంతుల్లో 9×4, 3×6) రాణించడంతో దిల్లీ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట సర్వీసెస్ 178కే ఆలౌటైంది. హర్షిత్ రాణా (4/47), ప్రిన్స్ యాదవ్ (3/28) రాణించారు. బదులుగా దిల్లీ 19.4 ఓవర్లలో 2 వికెట్లే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది.

నిలిచిన రూట్, బ్రూక్

సిడ్నీ: ఆస్ట్రేలియాకు యాషెస్ సిరీస్‌ను 03తో కోల్పోయినా, నాలుగో టెస్టులో నెగ్గడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్న ఇంగ్లాండ్.. చివరిదైన అయిదో టెస్టులో తడబడి, పుంజుకుంది. వర్షం, వెలుతురు లేమి కారణంగా 45 ఓవర్లే సాధ్యమైన తొలి రోజు ఆటలో ఆ జట్టు.. మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్లకు 211 పరుగులు చేసింది. ఓపెనర్లు క్రాలీ (16), డకెట్ (27)లతో పాటు బెతెల్ (10) త్వరగా ఔటవడంతో 57 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన ఇంగ్లాండ్‌ను.. హ్యారీ బ్రూక్ (78 బ్యాటింగ్; 92 బంతుల్లో 6×4, 1×6), జో రూట్ (72 బ్యాటింగ్; 103 బంతుల్లో 8×4) ఆదుకున్నారు. ఈ జంట అభేద్యమైన నాలుగో వికెట్‌కు 154 పరుగులు జోడించింది. స్టార్క్, నీసర్, బోలాండ్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఆస్ట్రేలియా బ్యాటర్ ఖవాజాకు ఇదే చివరి టెస్టు.

వాళ్లిద్దరూ నిలిచారు: టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ 35/0తో ఇన్నింగ్స్‌ను మెరుగ్గానే ఆరంభించింది. కానీ ఆస్ట్రేలియా పేసర్లు విజృంభించడంతో తడబడింది. డకెట్ (27), క్రాలీ (16), బెతెల్ (10) స్వల్ప వ్యవధిలో వెనుదిరిగారు. డకెట్‌ను ఔట్ చేయడం ద్వారా స్టార్క్.. ఆసీస్‌కు తొలి వికెట్‌ను అందించాడు. ఆ తర్వాత ఎనిమిది బంతుల వ్యవధిలో క్రాలీ, బెతెల్ వికెట్లు చేజార్చుకున్న ఇంగ్లాండ్.. 57/3తో కష్టాల్లో పడింది. ఈ స్థితిలో రూట్, బ్రూక్ నిలిచారు. ఆస్ట్రేలియా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ జంట.. ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లింది. ఈ క్రమంలో 65 బంతుల్లో రూట్.. 63 బంతుల్లో బ్రూక్ అర్ధసెంచరీలు అందుకున్నారు. వర్షం వల్ల ఆటగాళ్లు ముందుగానే టీకి వెళ్లారు. ఆ తర్వాత వర్షం తగ్గినా.. వెలుతురు మందగించడంతో మరో సెషన్ మిగిలి ఉండగానే ఆటను ఆపేశారు. బోండి బీచ్ ఉగ్రవాద దాడి మృతులకు సంతాపంగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ ప్లేయర్లు ఆట ఆరంభానికి ముందు మౌనం పాటించారు. నల్ల రిబ్బన్లను ధరించి బరిలోకి దిగారు. దాడి సమయంలో షూటర్లపై తిరగబడిన అహ్మద్‌తో పాటు పోలీసులు, అత్యవసర విభాగం సిబ్బంది కూడా నివాళి కార్యక్రమంలో పాల్గొన్నారు.

సంక్షిప్త స్కోర్లు... ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్: 211/3 (క్రాలీ 16, డకెట్ 27, బెతెల్ 10, రూట్ 72 బ్యాటింగ్, బ్రూక్ 78 బ్యాటింగ్; స్టార్క్ 1/53, నీసర్ 1/36, బోలాండ్ 1/48)

138 ఏళ్లలో తొలిసారి..

ఇంగ్లాండ్‌తో యాషెస్ అయిదో టెస్టులో ఆస్ట్రేలియా తుది జట్టులో స్పిన్నర్ లేకుండానే బరిలోకి దిగింది. స్పిన్‌కు అనుకూలించే సిడ్నీ పిచ్‌పై స్పెషలిస్టు స్పిన్నర్ లేకుండానే ఆడుతోంది. సిడ్నీలో ఆ జట్టు స్పిన్నర్‌ను దింపకపోవడం 138 ఏళ్లలో ఇదే తొలిసారి. స్పెషలిస్ట్ స్పిన్నర్ టాడ్ మర్ఫీని కాదని ఆల్‌రౌండర్ బ్యూ వెబ్‌స్టర్‌ను ఆస్ట్రేలియా తుది జట్టులోకి తీసుకుంది. లబుషేన్, హెడ్‌ల రూపంలో పార్ట్‌టైమ్ స్పిన్నర్లు మాత్రమే ఆ జట్టుకు అందుబాటులో ఉన్నాడు. ఈ సిరీస్‌లో ఆసీస్ ప్రధాన స్పిన్నర్‌ను తుది జట్టులోకి తీసుకోకపోవడం ఇది మూడోసారి. బ్రిస్బేన్‌లో జరిగిన రెండో టెస్టు (డేనైట్)లో నాథన్ లైయన్‌ను ఆ జట్టు పక్కనపెట్టింది. మూడో టెస్టులో లైయన్ పునరాగమనం చేసినా.. గాయం కావడంతో నాలుగో టెస్టుకు దూరమయ్యాడు. అతడి స్థానంలో ఎంపికైన స్పిన్నర్ టాడ్ మర్ఫీని ఇప్పటిదాకా ఆడించలేదు. మరోవైపు ఇంగ్లాండ్ కూడా తమ ప్రధాన స్పిన్నర్ షోయబ్ బషీర్‌ను వరుసగా అయిదో టెస్టులోనూ బరిలోకి దింపలేదు.

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (BCB) సంచలన నిర్ణయం తీసుకుంది. టీ20 వరల్డ్ కప్ 2026 తమ గ్రూప్ మ్యాచ్‌లు భారత్‌లో ఆడబోమని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఆ దేశ యూత్ మరియు స్పోర్ట్స్ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ అధికారికంగా ప్రకటించారు. ఐపీఎల్ నుంచి వారి స్టార్ బౌలర్ ముస్తాఫిజుర్ రహ్మాన్‌ను (కేకేఆర్) తొలగించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.

ముస్తాఫిజుర్ ఉదంతంపై బీసీబీ ఇవాళ అత్యవసర సమావేశాన్ని నిర్వహించుకుంది. ఇందులోనే భారత్‌లో మ్యాచ్‌లు ఆడకూడదని నిర్ణయించారు. ఈ విషయమై ఐసీసీకి లేఖ రాయాలని తీర్మానం చేశారు. భారత్‌లో తమ ఆటగాళ్లు రక్షణ లేదని, అందుకే తమ గ్రూప్ స్టేజీ మ్యాచ్‌లను శ్రీలంకలో నిర్వహించాలని ఐసీసీని కోరుతామని బీసీబీ అధ్యక్షుడు అమినుల్ ఇస్లాం బుల్బుల్ తెలిపారు. ఆట గాళ్ల భద్రత, గౌరవం తమ ప్రాధాన్యత అని ఆయన చెప్పుకొచ్చారు.

కాగా, బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడుల నేపథ్యంలో ఆ దేశ ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ నుంచి తొలగించిన విషయం తెలిసిందే. వేలంలో ముస్తాఫిజుర్‌ను కేకేఆర్ రూ. 9.20 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది.

ముస్తాఫిజుర్‌ను ఐపీఎల్ నుంచి తప్పించడంపై బంగ్లాదేశ్ ప్రభుత్వం గుర్రుగా ఉంది. ఇది తమ దేశ క్రికెటర్లను అవమానించడమేనని తెలిపింది. ముస్తాఫిజుర్ ఉదంతానికి ప్రతిచర్యగా భారత్‌లో వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడకూడదని నిర్ణయించుకుంది. అలాగే దేశంలో ఐపీఎల్ ప్రసారాలను కూడా నిలిపివేయాలని తీర్మానించుకుంది.

కాగా, ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న టీ20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ జట్టు గ్రూప్‌సిలో పోటీపడనుంది. ఈ గ్రూప్‌లో వెస్టిండీస్, ఇటలీ, ఇంగ్లండ్, నేపాల్ మిగిలిన జట్లుగా ఉన్నాయి. భారత్‌లోని కోల్‌కతా, ముంబై నగరాల్లో బంగ్లాదేశ్ తమ వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడనుంది.

గ్రూప్ దశలో బంగ్లాదేశ్ ఆడబోయే మ్యాచ్‌లు

ఫిబ్రవరి 7: వెస్టిండీస్ vs బంగ్లాదేశ్ (ఈడెన్ గార్డెన్స్, కోల్‌కతా)

ఫిబ్రవరి 9: ఇటలీ vs బంగ్లాదేశ్ (ఈడెన్ గార్డెన్స్, కోల్‌కతా)

ఫిబ్రవరి 14: ఇంగ్లాండ్ vs బంగ్లాదేశ్ (ఈడెన్ గార్డెన్స్, కోల్‌కతా)

ఫిబ్రవరి 17: నేపాల్ vs బంగ్లాదేశ్ (ముంబై)

ఇదిలా ఉంటే, ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యుల బంగ్లాదేశ్ జట్టును కూడా ఇవాళ (జనవరి 4) ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా లిట్టన్ దాస్, వైస్ కెప్టెన్‌గా మొహమ్మద్ సైఫ్ హస్సన్ ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన ఐర్లాండ్ సిరీస్‌కు దూరంగా ఉన్న పేసర్ తస్కిన్ అహ్మద్ రీఎంట్రీ ఇచ్చాడు.

వికెట్ కీపింగ్, బ్యాటర్ జాకిర్ అలీ, బ్యాటర్ మహిదుల్ ఇస్లాం అంకోన్‌కు జట్టులో చోటు దక్కలేదు. ఫామ్‌లో ఉన్నా, స్టార్ బ్యాటర్ నజ్ముల్ హసన్ షాంటోపై వేటు పడింది.

టీ20 ప్రపంచకప్ 2026కు బంగ్లాదేశ్ జట్టు..

- **లిట్టన్ కుమార్ దాస్ (కెప్టెన్)**
- **మొహమ్మద్ సైఫ్ హసన్ (వైస్ కెప్టెన్)**
- **తంజీద్ హసన్**
- **మొహమ్మద్ పర్వేజ్ హోసైన్ ఎమోన్**
- **తౌహిద్ హ్రిదోయ్**
- **షమీమ్ హసన్**
- **ఖాజీ నూరుల్ హసన్ సోహాన్**
- **మహెది హసన్**
- **రిషాద్ హసన్**
- **నసుమ్ అహ్మద్**
- **ముస్తాఫిజుర్ రహ్మాన్**
- **తంజీమ్ హసన్ సకిబ్**
- **టాస్కిన్ అహ్మద్**
- **మొహమ్మద్ షైఫుద్దిన్**
- **షోరీఫుల్ ఇస్లాం**

యూపీ వారియర్జ్‌కు కొత్త కెప్టెన్.. దీప్తి శర్మపై వేటు

మహిళల ఐపీఎల్ 2026 (WPL) ప్రారంభానికి ముందు యూపీ వారియర్జ్ సంచలన నిర్ణయం తీసుకుంది. తమ ఫ్రాంచైజీ నూతన కెప్టెన్‌గా ఆసీస్ దిగ్గజం మెగ్ లాన్నింగ్‌ను నియమించింది. ఈ విషయాన్ని వారియర్జ్ యాజమాన్యం సోషల్‌మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది.

33 ఏళ్ల లాన్నింగ్‌ను వారియర్జ్ ఈ సీజన్ వేలంలో రూ. 1.9 కోట్లకు కొనుగోలు చేసింది. లాన్నింగ్ నియామకంతో గత సీజన్ వరకు కెప్టెన్‌గా వ్యవహరించిన దీప్తి శర్మపై వేటు పడింది. రానున్న సీజన్‌లో దీప్తి సాధారణ ప్లేయర్‌గా కొనసాగుతుంది. దీప్తిని ఈ సీజన్ వేలంలో వారియర్జ్ యాజమాన్యం రూ. 3.2 కోట్లు వెచ్చించి, తిరిగి సొంతం చేసుకుంది.

లాన్నింగ్‌కు కెప్టెన్‌గా ఘనమైన ట్రాక్ రికార్డు ఉంది. ఆమె సారథ్యంలో ఆసీస్ ఓ వన్డే ప్రపంచకప్, 4 టీ20 ప్రపంచకప్‌లు గెలిచింది. డబ్ల్యూపీఎల్ కెప్టెన్‌గానూ లాన్నింగ్‌కు మంచి ట్రాక్ రికార్డే ఉంది. ఈమె నేతృత్వంలో ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా మూడు ఎడిషన్లలో ఫైనల్‌కు చేరింది. లాన్నింగ్‌ను డీసీ యాజమాన్యం ఇటీవలే విడుదల చేసింది. లాన్నింగ్ సారథ్యంలో వారియర్జ్ పరిస్థితిలో మార్పు వస్తుందేమో చూడాలి. ఈ ఫ్రాంచైజీ డబ్ల్యూపీఎల్ చరిత్రలో అత్యంత పేలవమైన ట్రాక్ రికార్డు ఉన్న జట్టుగా ఉంది. తొలి ఎడిషన్‌లో (2023) ఐదింటి మూడో స్థానంలో నిలిచిన ఈ జట్టు.. సీజన్ సీజన్‌కు మరింత దిగజారుతూ నాలుగు (2024), ఐదు (2025) స్థానాలకు పడిపోయింది. కాగా, డబ్ల్యూపీఎల్ 2026 జనవరి 9 నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. సీజన్ ఓపెనర్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, ఆర్సీబీ తలపడనున్నాయి. వారియర్జ్ తమ తొలి మ్యాచ్‌ను జనవరి 10న (గుజరాత్ జెయింట్స్‌తో) ఆడనుంది.